విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

102764

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ సెప్టెంబరు ౭ వ ౧౯౩౬ సోమవారము అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ { ట్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్.
శా. శ. ౧౮౫౮ — శ్రీధాత సం॥ అధిక భాద్రపద బ॥ ౭ సోమవారము. — ౨ ఆబాన్ ౧౩౪౫ ఫ. } సంచిక ౩౫

ప్రపంచములోని నాగరిక రాష్ట్రములలో అనేకవిధములగు పత్రికలు విరివిగా ప్రకటింపబడుచు లక్షలకొలది విక్రయింపబడుచునుండుట మనము చదువుచున్నాము. వర్తమానకాలమున బ్రిటిషుహిందూదేశములోకూడ ఎన్నియో తీవ్ర పత్రికలు, ఎన్నియో భాషలలో వ్యక్తులవలనను, సంఘములవలనను, జాయింటుస్టాకుకంపెనీలవలనను నడుపబడుచుండుట మనము ఎరిగియున్నాము. బ్రిటిషు హిందూదేశమున పత్రికాస్వాతంత్ర్యము లేదని పలుమారులు అచ్చటి రాజకీయ విశారదులు, పత్రికాసంపాదకసంఘములు, కాంగ్రెసుకార్యకర్తలు ఉపన్యసించగా దూరమునుండి మనము వినుచునేయున్నాము. అయినను, పత్రికలసంఖ్య బాగుగనేయున్నది. ప్రతిసంవత్సరము వందలకొలది క్రొత్తపత్రికలు బయలుదేరి దేశీయుల వివిధవిషయిక విజ్ఞానమును పెంపొందించుచునేయున్నవి. కొంతకాలముక్రింద మద్రాసులోని "హిందూ" దినపత్రికాధిపతి, రంగస్వామి అయ్యంగారు చనిపోయినప్పుడు, "లండను టైమ్సు"వంటి ప్రపంచ ప్రఖ్యాతపత్రిక హిందూపత్రిక కడు కట్టుదిట్టముగ నడుపబడుచున్నదనియు ఆదిశ ఇంగ్లాండు పత్రికలకు తీసిపోవనియు పొగడి యుండిరి. ఆ సంగతిని వదలిపెట్టినను, హిందూస్థానములోని దేశీయరాజ్యములు మైసూరు, తిరువాన్కూరు, కొచ్చిను సంస్థానములలో అనేకపత్రికలు ఇంగ్లీషునను, దేశభాషలందునను, వెలువడుట చూచియున్నాము. సుమారు ౯ సంవత్సరములక్రింద నేను తిరువాన్కూరుసంస్థానపు రాజధానియగు త్రివేండ్రమునగరమున జరిగిన యొకమహాసభకు పోయినప్పుడు అచ్చటి పత్రికాధిపతులలో కొందరు ఏర్పరుపబడిన [illegible] యుండవచ్చునని నాకు జ్ఞాపకము కలదు!

ఆదేమి దురదృష్టమో, కాని మనదేశమున పత్రికల ప్రచారము చాలతక్కువ. ఉన్నవైనను ఉర్దూలో హెచ్చు; దేశభాషలలో తక్కువ. ఈస్థానములోనున్న ఉ దినపత్రికలలో నొకటియైనను మద్రాసు, బొంబాయి, కలకత్తాలోని దినపత్రికలంత వ్యాప్తి కలదిగాని, పుటబాహుళ్యము కలదిగాని లేదు. పరిస్థితిచూచినను, కనుబొమలు అదిరిపడి పెంట్రుకలవలె, ఎంతకాలమైనను ఎదుగుబొదుగు లేకుండ, గానుగనుకట్టిన ఎద్దులవలె ఎంతకాలము నడచుచున్నను, కన్నుకుదెరచి చూచినచో ఉన్నచోటనేయున్నవి! ఒక పేర్కొనదగు ఇంగ్లీషుపత్రికకూడ తగినవ్యాప్తి కలది కాదు. ప్రభుత్వమువారి ప్రోత్సాహములేనందువా? ప్రభుత్వమువారి ద్రవ్యసహాయము తగినవిధమున పొందని పత్రిక ఈరాష్ట్రమున నొక్కటియైనను న్నదాయని నాకు సందేహము తోచుచున్నది. ప్రభుత్వమువారు పత్రికలమధ్యలో పత్రిక ఒక చందాకంటె ఎక్కువ రెండంతలకు తక్కువ వకొక్కదానికి ధరకట్టి ఇచ్చుచున్నారు! అయినను, ఆదిమధ్యమము చాల విస్తారముగనే యున్నది! ఇటీవల రాజధానినగరమగు హైదరాబాదులో ఉర్దూలో ప్రకటించిన ౧౯౩౫ వ నివేదికలో, నివేదికాసంవత్సరమున ఒక క్రొత్తపత్రికయైనను వెలువడుభాగ్యము కొంచెములేదనియు,

మన రాష్ట్రములోని పత్రికలు

(ఒకరు)

సంవత్సరారంభమునందుండినవానిలో రెండుపత్రికలు ఆపివేయబడినవనియు తెలియుచున్నది. మన రాజధానీనగరము మ.ఘ.వ. ప్రభువర్యుని ౨౫ సంవత్సరములకాలమున వివిధవిషయములందు అభివృద్ధికాంచినదనియు, విద్యావిషయమున చాలముందునకు పోవుచున్నదనియు, ఉర్దూలోని విజ్ఞానసారము చేయుచున్న విశ్వవిద్యాలయమువలన విజ్ఞానకిరణములు నలుదెసల వ్యాపించుచున్నవనియు దేశమునను బయటను వినుచున్న ప్రశంసలు యదార్థములు కావచ్చును. విద్యార్థులసంఖ్య అపరిమితముగ పెరుగుచు, పశ్చిమదేశములయొక్కయు పూర్వదేశములయొక్కయు విజ్ఞానసమీకరణము మన రాష్ట్రమున జరుగుచుండినను, ఏభాషలో ఒక క్రొత్తపత్రికయైనను వెలువడకుండుటకు కారణమేమి? పత్రికలు దేశమునందున్నవి చాలుననియా? రాజ్యములోని దేశభాషలగు తెలుగు, మహారాష్ట్రము, కన్నడములలో, మొదటి రెండింటియందు ఒక్కొక్క పత్రిక కలదు. మొదటిదానిలో "గోలకొండ" అర్ధవారపత్రిక. మహారాష్ట్రములోని "విజ్ఞానవిజయ"మను వారపత్రిక. ఇక కన్నడభాష ఆమాత్రమునకైనను నోచుకొనలేదు. ౭ లక్షల తెనుగువారికి, ౩౫ లక్షల మహారాష్ట్రులకు క్రమముగా, ఒక అర్ధవారపత్రిక, వారపత్రిక చాలుననిగాని, ౧౬ లక్షలనుమించిన కన్నడులకు పత్రిక అవసరములేదనిగాని ఎవరైన చెప్పసాహసింతురా? కనుక ఎక్కువపత్రికల కవకాశము కలదన్నమాట నిశ్చయము! అట్లయినచో ఈవృత్తి నవలంబించగోరువారు లేరా? మొత్తముమీద మనరాష్ట్రములో పత్రికలు వెలువడకుండుటకుగల కారణములను బుద్ధిమంతులగువారు తెలిసికొనవలసియున్నది.

మనరాష్ట్రములో అమలునందున్న పత్రికల నియమావళియే పత్రికాప్రచారమునకు కళంకమని కొందరు తలచుచున్నారు. ఈవిషయమునకు మన రాష్ట్రమునందున్న నియమములను సంగ్రహముగా వివరింపుచున్నాము. వానిని జూచినవిమ్మట గాని ఈవిషయమున సరియగు సదభిప్రాయము ఎవరును స్థాపించజాలరు. తొందరపడి ఇష్టమువచ్చిన అభిప్రాయమిచ్చుటకన్న సంగతులు బాగుగా తెలిసికొని పిమ్మట అభిప్రాయమునిచ్చుట న్యాయము. చాలసంవత్సరములనుండి మనదేశమున ఈనియమములు అమలులో నున్నవి. ఇవి శాసనసభలవలన అంగీకరించి జారీచేయుచుండిన ఖానూను కాదు. అనేకముఖ్యవిషయములలో, ప్రజలయొక్క నైసర్గికహక్కులకు బాధకములగునట్టి సమస్యలలోగూడ, ప్రభుత్వశాఖలవారు నియమము నేర్పరచి, కొన్నివేళల మ.ఘ.వ. ప్రభువుగారి యంగీకారము పొందియు మరికొన్నివేళల ప్రభుత్వమువారి యంగీకారము మాత్రముతోను, నియమముల నేర్పరచి వానిని జారీచేయుట మన ప్రభుత్వముయొక్క సంప్రదాయము. అట్టి నియమములలోనే ఈపత్రికల నియమములుకూడను వీనిలో ముఖ్యములగువాని క్రింద చదువరుల యుపయోగార్థము పొందుపరచుచున్నాము.

"ఏదేనిపత్రికను ప్రకటించదలచ గోరువాడు మహాకమా మాలగుజారి ఆబాదుకు కొత్వాలీ ఉమూరు (హోంసెక్రెటరీ) లో దరఖాస్తు రెండురూపాయల స్టాంపుపెట్టి దాఖలు చేయవలయును. (ఇటీవల ఇట్టి దరఖాస్తు రాజకీయ శాఖా కార్యదర్శివద్ద దాఖలు చేయవలయునను మార్పు జరిగినది) (నియ:౧౧). దానిపైన దరఖాస్తు ఇచ్చిన అతనినడవడి, ఆర్థికస్థితి ఇతర పరిస్థితులను గురించి పైఅధికారి విచారణ జరుపవలయును. (నియ:౧౨) విచారణ జరిపినపిమ్మట పత్రిక ప్రకటించుటకై అజ్ఞ ప్రసాదించుటయు, నిరాకరించుటయు ప్రభుత్వమువారి అనుగ్రహాధీనము (నియ: ౧౩). అజ్ఞ యిచ్చుట ప్రభుత్వమువారి కిష్టముగా నున్నచో దరఖాస్తుదారుడు ఒక ప్రత్యేక కరారునామాను తమసన్నిధి దాఖలు చేయుమని అజ్ఞాపింతురు (నియ:౧౪). ఇట్టికరారునామా దాఖలుఅయినమీదట దరఖాస్తుదారుని పత్రికను ప్రకటించుటకై సెలవియ్యబడును: తరువాత ప్రభుత్వ కార్యాలయమువారు స్థానిక పోలీసు అధికారులద్వారా అట్టి పత్రికపైన నిగరాని ఉంచుదురు [నియ:౧౫] అట్టి అనుజ్ఞనుపొందిన పత్రికా సంపాదకుడు ప్రభుత్వమువారి అజ్ఞను పొంది నడుపబడుచున్న ఏదేని ముద్రణాలయములో పత్రికను ముద్రింపకలసియుండును. [నియ:౧౬] కరారునామాలో ఏముద్రణాలయమున పత్రికను ప్రకటించెదనని దరఖాస్తుదారుడు నిర్ణయించియున్నాడో, ఆదికాక వేరొక ముద్రణాలయమున పత్రికను ముద్రించదలచినచో, ఆసంగతి వ్రాతపూర్వకముగా స్థానిక పోలీసు అధికారికిని, హోంసెక్రెటరీకిని [ఇప్పటిమార్పు ననుసరించి రాజకీయ కార్యదర్శికి] తెలుపవలసి యుండును [నియ:౧౭] పత్రికను ప్రకటింప నధికారము పొందినవాడు, తనపత్రికయొక్క స్వభావమును (నాయియ్యత్) మార్పదలచినచో అతడు హోంసెక్రెటరీలో (ఇప్పటిమార్పు ననుసరించి రాజకీయ కార్యదర్శివద్ద) రెండు రూపాయల స్టాంపుఅంటించి దరఖాస్తు ఇచ్చుకొనవలయును (నియ.౧౮) ఇట్టిదరఖాస్తును అంగీకరించుటయు, నిరాకరించుటయు ప్రభుత్వమువారి అనుగ్రహాధీనము (నియ:౧౯) పత్రికను ప్రకటించుటకు ప్రభుత్వాజ్ఞనుపొందినవాడు, ప్రభుత్వమువారి అంగీకారము పొందక, తన పత్రికను ఇంకొకరికి ముంతఖలు (ట్రాన్స్ఫర్) చేయగూడదు. అట్లుకోరకొన్నచో, హోంసెక్రెటరీ (ఇప్పటిమార్పు ప్రకారము రాజకీయకార్యాలయము)లో రెండురూపాయల స్టాంపుపెట్టి దరఖాస్తు ఇచ్చుకొనవలెను. అట్టిదరఖాస్తు దాఖలుఅయినమీదట, వెనుక చెప్పబడిన నియమముల ప్రకారము [అనగా క్రొత్తపత్రిక ప్రకటించు విషయముననే యేనియమములు వెనకలవో వాని ప్రకారమే] ఒక్క క్రొత్తవాని నడవడి, ఆర్థికస్థితి ఇతరపరిస్థితులు మున్నగువానినిగూర్చి విచారణ జరుపబడును. [నియ:౨౦]. దినపత్రికయొక్క ఆరుసంచికలుగాని, వారపత్రికయొక్క నాల్గుసంచికలుగాని, ఇతరవిధముల పత్రికలయొక్క మూడుసంచికలుగాని వరుసగా, ప్రభుత్వమువారి అజ్ఞననుసరించి తప్ప, ఆగిపోయినయెడల, పత్రికాసంపాదకుడు ఆపత్రికను మరల ప్రకటింపగోరినచో, అతడు మొట్టమొదట హోంసెక్రెటరీలో [ఇప్పటిమార్పు ననుసరించి రాజకీయకార్యదర్శివద్ద దరఖాస్తు రెండురూపాయలస్టాంపుపెట్టి దాఖలుచేయవలయును. దానిలో మధ్యకాలమున సంచికలు ఆగిపోయిన కారణములను వివరముగా చూపవలయును. అప్పుడు ప్రభుత్వమువారు పత్రికను మరల ప్రకటింప నాజ్ఞయిచ్చుటయును, వద్దని నిషేధించుటయు వారి అనుగ్రహాధీనము [నియ:౨౧] పత్రికా సంపాదకత్వమునకు అజ్ఞ పొందినవాడెవడైన చనిపోయినపక్షమున, అతని ఖానూను సంబంధమైన ప్రతినిధి [ఖాయం మొకాం ఖానూని (Legal Representative)] ఆపత్రికను నడపగోరినయెడల, సంపాదకుడు చనిపోయిన తారీఖునుండి నెలదినములలో దరఖాస్తు దాఖలుచేయవలయును. [నియ:౨౨]. ఎవరైన పత్రికాసంపాదకుడు తనపత్రికను రిజస్టరుచేయించగోరినయెడల హోంసెక్రెటరీలో రెండు రూపాయలు: పత్రికయొక్క ఒక ప్రతిని, దరఖాస్తుతో దాఖలుచేసి రిజస్టరీ చేయించుకొనవచ్చును. [నియ:౨౩]. నియమములు ఇన్నియే అనగా ౨౩లో ౧౦ తీసివేసినచో ౧౩. కనుక నియమావళి దీర్ఘముగ లేదు. సంగ్రహముగనే యున్నది. ఈనియమములు ౧౧నుండి ఆరంభమేలయైనవని ఎవరైన సందేహించవచ్చును: యదార్థమేమనగా, మొదటి పదినియమములు ముద్రణాలయముల అంగీకారము స్థాపనమును గురించినవి. అనగా మొత్తము ఈనియమావళిలో ౨౩ నియమములుకలవు. ముద్రణాలయములను, పత్రికలనుగూర్చి ఒకచోటనే నియమము లేర్పరుపబడినవి.

ఇక పత్రిక వెలువడుటకు ముందు దాఖలుచేయవలసిన కరారునామాలో, "నేనీపని చేయను," "ఈపని చేయుదును" ఇత్యాది వివరములతో గూడిన షరతులుకలవు. వానిలో నొకటి ఏమనగా: నేను రాజకీయవిషయములు [సియాసీ ఉమూర్]లను గూర్చి వ్రాయను అను కరారుకూడకలదు. నియమావళిలోని అచ్చుకరారునామా ఫారములో నీవాక్యములేదుకాని దరఖాస్తు, ప్రస్తుతపుఫారములోను ఈవాక్యము నుంచుకలము తో వ్రాసి, అట్టికరారునామామీద దస్కతులు తీసికొనిన సంగతి నాకు అనుభవమువలన తెలిసియున్నది. అధమము నా ఉపపత్రికల సంపాదకులు నాసహాయముతో నిట్టి కరారునామాలు ప్రభుత్వాజ్ఞను సారము వ్రాసి దాఖలుచేసినందు

[మొదటిపేజీ తరువాయి]

నను విషయము ఇంతబాగుగా జ్ఞప్తికివచ్చినది కరారునామాలోని చివరిమాటల సారాంశము ఇట్లున్నది "నేనుగాని నాప్రతినిధిగాని, నాస్థలము నాక్రమించువాడుకాని [జానిషీన్] పైషరతులలో దేనినైనను ఉల్లంఘించినపక్షమున, ప్రభుత్వమువారు నాపత్రికను ఆపివేయవచ్చును. అటువంటిసందర్భములో నేనుగాని నాప్రతినిధిగాని, నాస్థలము నాక్రమించువాడుగాని ఎట్టినష్టపూర్తిని పొందుటకు అర్హుడు కాజాలడు. పైజవాబుదారియేకాక, తత్కాలమున అమలులోనుండు ఖానూను ప్రకారము నాపైనగాని, నా ప్రతినిధిపైనగాని, నాస్థలము నాక్రమించువానిపైనగాని ఎట్టిజవాబుదారీ రాగలదో అదికూడ రావచ్చును"

ఈనియమములు కఠినముగా కనుపడవుగాని, వీనిలోనున్న మూడు అంశములు పత్రికల ప్రకటన కంగీకారమునిచ్చుటలో ఆటంకములుగా నున్నవి ౧ నడవడి, ఆర్థికస్థితి, ఇతరస్థితిగతులు పోలీసుఅధికారులద్వారా విచారణ జరుపబడుచున్నవి. కనుక ఈవిషయమున వారికి తృప్తికరమగువారుగా నిర్ణీతులగుట కష్టము ౨. అంగీకారమిచ్చుట నిరాకరించుట ప్రభుత్వమువారి అనుగ్రహాధీనము కనుక క్రొత్తపత్రికల కంగీకారమిచ్చుటకంటె నిరాకరించుటయే అనుకూలముగా తోచుటకు కారణముకలదు. ఏలయన క్రొత్తపత్రికల కంగీకారమిచ్చి విచారణభారము పోలీసుమీద ఎక్కువ చేయుట శ్రమతోగూడినది పోలీసువారైనను తమకు గల వివిధకర్తవ్యములతోనే అవస్థపడుచుందురు. కనుక క్రొత్త చెడదలు పెట్టుకొనుట వారికిని అయిష్టముగానేయుండును ౩. రాజకీయ విషయములు పత్రికలో వ్రాయగూడదను కరారు ఎట్టిదో, ఈకరారును పత్రికాధిపసంపాదకులు నెరవేర్పగలరో లేదో ప్రభుత్వమువారియోచనకు తరచుతాకమానదు. కనుక మొత్తముమీద దరఖాస్తుల నిరాకరణకుగల కారణములు ఎక్కువగాను అంగీకారమునకు కారణములు తక్కువగానుండుట సహజము కనుకనే క్రొత్తపత్రికలకు అంగీకారము సాధారణముగా దొరకుటలేదు కొందరికి ఈమధ్యదొరకినదిగదా అనిచూపించవచ్చును అదిగాక వారు ప్రభుత్వమువారిదృష్టిలో మంచినడవడి కలవారనియు, మంచి ఆర్థికస్థితికలవారనియు, ఇతర పరిస్థితులు బాగుగా గలవారనియు, రాజకీయవిషయములు వ్రాయనివారనియు తృప్తికరముగా తోచియుండవచ్చును. కనుకనే వారు అంగీకార మొసగియుందురు! వేయిమాటలేల? ఈవిషయము ప్రభుత్వమువారి అనుగ్రహాధీనమై యుండినస్థితిలోను, ముద్రణాస్వాతంత్ర్య మనునది ప్రజల యొక్క నైసర్గికమగు హక్కుగా నంగీకరింపబడియుండని రాష్ట్రములోను, విద్యవచ్చినవారి సంఖ్య చాలతగ్గియున్న రాజ్యమునందును, పత్రికా ప్రచురణమున కింతకంటె మంచిదినములు త్వరలోవచ్చునని తోచదు! అయినను మనము నిరాశపడక యున్న పత్రికలుమాత్రము ఆగిపోకుండునట్లు కాపాడుకొనుట వివేకము.

పురాణపుగరానా

(ధరణికోట శ్రీనివాసులు, విద్యార్థి)

13

అదేమికారణమోకాని మాసత్తిగాడికిచిన్నప్పటి నుండి గవ్వాలంటే మహాసరదా వా[...] స్కూలుఫైనలుదాకా చదివేడు తరువాత[...] త్రిపరీక్షలో బుజ్జగిద్దలు చేసుకున్న[...] దేశపరిస్థితులు వ్రాయమంటే వెయ్యిపేజీలకు అవలీలగా వ్రాస్తాడు ప్రాచీ[...] గురించి లెక్చరిమ్మంటే పదిఘంటలు ఏకధా[...] దంచేస్తాడు. వాడు రిసెర్చి హిస్టారికల్ సొసైటీ (Researcl Historicrl Society) సభ్యుడని నిస్సందేహంగా అనవచ్చు. ఒకరిని ఇన్సల్టుచెయ్యడంవాడికి చాలాసరదా. గ్రామములోనికి యాచననిమిత్తమై వచ్చినబ్రాహ్మణులతో నయివాలేక శిష్యులతోనైన వాదించుచు ఏవో వాలుగు చొప్పదంటు ప్రశ్నలువేసి వారినిజలో స్మరయమపించెవాడు సత్తిగాడినోటికి ద్వారబంధములులేవు యెవరినైనా యెంతమాటైన అనేస్తాడు Birds of the same feather flock together అన్నట్లు వీడికి స్నేహితబృందముకూడా అటువంటిదే దొరికింది

సత్తిగాడు బ్రాహ్మణకులమందు బుట్టినను ప్రస్తుత ప్రపంచముచూచియోలేక తనునాలుగు ఇంగ్లీషుముక్కలు చదువుకున్నాడనో, ఫ్యాషను అవలంబించాడు. ఫ్యాషను అవలంబింపకపోయిన ఏసభలకు ఆహ్వానముండదని, యేసంఘమున గౌరవముండదని, టీపార్టీలకుపిలుచువారుండరని, ప్రజలలో మర్యాదలేదని, వేయేల ప్రస్తుతనాగరిక ప్రపంచమున అతనికి తావేలేదని వానిపెద్దనమ్మకము తనకు తెలివితేటలు, శక్తిసామర్థ్యాలు వున్నాయాయని ఆలోచించుకోకుండా, తానొక గొప్పవ్యక్తిత్వము సంపాదించి ప్రపంచములో గౌరవము సంపాదించవలయునని వానిపెద్దకోరిక. ఇతనిట్టి వ్యూహాలుపన్నుచుండ కొందరులోలోన ఇతని నిందించుచున్నను ప్రత్యక్షమున ఇతనికిలోబడువారు అతనెట్టి వ్యూహాలుపన్నినను, ఏవరెన్ని యనుకొన్నను అతనికిగౌరవము లభించినది కాదు.

సత్తిగాడి తండ్రిగారికి, ఫ్యాషనుకుబద్ధుడైనము ఇతనివేషభాషలుచూచి పాపమాయనగారు లోలోనకుందువాడు. ఎంతోకష్టపడి ద్రవ్యమార్జించి నానాఅవస్థలుపడి వీడికి చదువుచెప్పిస్తే, కులమునుకీర్తిని బూడిదలో కలుపుచున్నాడని ఆయనగారిగోల ఎక్కడైన ఉద్యోగంచెయ్యరా అంటే ఇండిపెండెంటు ప్రొఫెషను (Independent Profession) అవలంబిస్తానని అనేవాడు కొన్నాళ్లకి మనసత్తిగాడికి దేశసంచారము చెయ్యవలెనని బుద్ధిపుట్టింది దీనికిడబ్బు బోలెడు కావలయునుకదా? ఏమిచేయవలె! దీనికి మనవాడొక యుక్తిచేశాడు కస్టమ్సు ఆఫీసులో గుమాస్తాపని ఖాళీవున్నాదని జీతము ౫౦ రూపాయలని, దానివలన మంచికసబు వుంటుందని పనిదొరకడానికి ౨౦౦ రూపాయలు డిపాజిటు పెట్టాలని, తండ్రిగారివెంట ౨౦౦ రూపాయలు యివ్వమని గబ్బిలమువలె [...] వెంటబడ్డాడు పాపము ఆయనగారు [...]లాగో కష్టపడి ఆడబ్బుతెచ్చి చేతికిచ్చాడు [...]చ్చినడబ్బులో సగం కాఫీహోటల్ వాండ్లు [...]ంచుకున్నారు. మిగుతాడబ్బుతో ౨ నెలలవరకు ఎక్కడెక్కడో తిరిగివచ్చాడు ఈసంగతి తండ్రిగారికి తెలిసి భగ్గునమండి వాడు ఇంటికి వస్తే గెంటేస్తానని కూర్చున్నాడు. ౨ నెలలకు సత్తిగాడు ఇంటికిత్వరగా చేరలాలేదు.

తండ్రిగారికి చికాకుచూచి సత్తిగాడుచాలా విచారపడ్డాడు. ఏదైనా వ్యాపారము చేసి స్వతంత్రంగా జీవింపవలెననుకున్నాడు యేవ్యాపారము చేదమన్నా డబ్బు అవసరమనితోచింది అయినయింతడబ్బు యెక్కడనుండితేవలె సత్తిగాడికి తండ్రిగారుడబ్బుయిత్తురనే నమ్మకం బొత్తిగాపోయింది పాపము ఈప్రయత్నం కూడా కొనసాగిందికాదు.

సత్తిగాడు లైబ్రరీకి తరచుగావెళ్లుచుండెడివాడు. వార్తాపత్రికలలో ఎచ్చటనోసభలు జయప్రదంగా జరిగినాయనీ మరియు ఏవేవో విషయాలు తెలియుచుండెడివి వీనికిగూడా ఒక సంఘముస్థాపించే ఉద్దేశముకలిగింది తన స్నేహితులందరిని పోగుచేసి వారలను సభలోస్థాపనుటకు ప్రోత్సహించేడు చివరకు పిఠాపురంలో సభలుజరుపాలని అన్ని ఆరేంజిమెంట్లుచేసుకున్నారు సభలకు యెవరురావలయునో వారలేవచ్చారు సంఘమునకు తగిన తెలివితేటలుగల అధ్యక్షుడుకావలయునని, అందుకు సమర్థుడు వసుల కొమయ్యశాస్త్రిగారేయని ఆయనగారిని అధ్యక్షతవహించడానికి వేడుకున్నాడు. దానికిసభ్యులంతా సెకండుచేసి ఏకగ్రీవంగా చప్పట్లుచరిచారు కొమయ్యశాస్త్రిగారికి అధ్యక్షతవహించుటకు సమర్థతలేకున్నను సభ్యుల ప్రోత్సాహమున ఒప్పుకొనక తప్పినదికాదు సత్తిగాడు సభ్యులంతా సకాలమునకువచ్చినందుకు థ్యాంక్సుసభ నిండాగుప్పేడు. తిరిగి ఆసంఘమునకు శ్రద్ధగాపనిచేయుటకు కార్యదర్శి సహాయకార్యదర్శి కావలయునని సభ్యుల యిష్టానుసారంగా ఈ క్రిందివారిని ఎన్నుకున్నాడు

౧ శ్రీయుత పొట్టిముక్కుల వెంకటకృష్ణారావు [కార్యదర్శి]

౨ పోతరాజు రామానుజాచార్యగారు [సహాయకార్యదర్శి] సభవారు ఈక్రిందనుదహరించిన ప్రకారము తీర్మానించారు

౧. ఈసంఘములో బ్రాహ్మణ యువజనులుతప్ప ఇతరులు చేరవీలులేదు.

౨. అస్పృశ్యతా నివారణకై ప్రతిసభ్యుడు ప్రయత్నించవలయును

3 ప్రతి బ్రాహ్మణయువకుడు సనాతన చాదస్తమునువదలి మతమును, దేశమును వుద్ధరించుటకు ప్రయత్నింపవలయును

౪. బాల్య వివాహములు వదలుటకు మరియు వితంతువివాహములు జరుపుటకు ప్రజలను ప్రోత్సహించుట

పై తీర్మానములు కావడంతోనే అధ్యక్షునికి కృతజ్ఞతావందనము అర్పించారు ఏలాగో వోలాగ సభ జయప్రదంగాజరిగింది ఈసంఘం తన మూడోయేటనే ఖండాంతర ప్రాముఖ్యతగాంచింది

సంఘవిషయం విని బ్రాహ్మణులంతా భగ్గున మండ్డారు సంఘసభ్యులకు అంతుపెట్టాలనుకున్నారు. బ్రాహ్మణ వృద్ధజంబూకాలల్లో వెంకట్రామయ్యశాస్త్రిగారు మేటి ఈసంఘసభ్యులంతా మాదిగవాండ్లలోకలిసి పాతున్నారని పెద్దగోల పెట్టాడు. సంఘమును ధ్వంసముచేయ నిశ్చయించుకున్నాడు శాస్త్రిగారు చాదస్తులలో అగ్రగణ్యుడు, మనిషి కుయుక్తులలో స్వరూపియని చెప్పవచ్చు ముఖముచెక్కుతో దీసిన పనసకాయలాగుంటుంది [...] నడినెత్తిన పిలక ఆకాశాన్ని చూస్తున్నట్లుగా కనపడుతూవుంటుంది శాస్త్రిగారికి తిండిలో మొనగాడని ప్రఖ్యాతనామం వుంది తిండిలో వృకోదరునికూడా ఓడించగలసమర్థుడు

శాస్త్రిగారు బ్రాహ్మణ యువజన సంఘసభ్యులకు ఏవిధంగానైనా అంతుపెట్టి, సంఘము బూడిదలో కలుపవలయునని నిశ్చయించుకొని బ్రాహ్మణవృద్ధులను సమకూర్చి సంఘసభ్యులను యిదివరకుండి పంక్తికి రానివ్వకూడదని బోధపర్చాడు వృద్ధులంతా "అలాగే"యని తలలూపేరు

ఈసంగతి సత్తిగాడికితెలిసి భగ్గునమండిపోయి చిందులుదొక్క ఆరంభించాడు. వెంకట్రామయ్యశాస్త్రిగారికి ఏలాగయినా శాస్తిచేయించాలని నిశ్చయించుకున్నాడు. వెంటనేసంఘసభ్యులకు ఈసంగతితెలిపేడు అందరు సమయముకు నిరీక్షిస్తూ కూర్చున్నారు.

వెంకట్రామయ్యశాస్త్రిగారు కొంచెము పురాణము చెప్పగలసమర్థుడు ఒకరోజు ఒక్క బ్రాహ్మణయింట్లో శాస్త్రిగారు పురాణంచెప్పుచుండగా, వేదాంత తత్వాన్ని వినడానికి బోలు బ్రాహ్మణ యువజనసంఘసభ్యులంతా[...] వితంతువులు, నారీమణులు, పిల్లల[...] అంతాపోగైనారు, శాస్త్రిగారు[...]గా పురాణం యాకరపెట్టుచున్నారు[...]యం మధుకులో[...], ఉన్నది [...]మకొమ్ము, కొమ్మకురెమ్మ, అని ఏకో[...]న్నాడు సభవారంతా తన్మయులై పోతున్నారు. శాస్త్రిగారుకూడా చెప్పుతూ చెప్పుతూ స్పృహతప్పిపోయవాడు సత్తిగాడు స్వామిగారు అలసిపోయినారని విసనకఱ్ఱబుచ్చుకొని విసురుతూ, విసురుతూ పిలకంమీదకొట్ట ఆరంభించాడు వీడి స్నేహితులంతా స్వామిగారు అలసిపోయినారని పాదములొత్తుటకు ముందుకువచ్చి ఒక్కపెట్టున గుంజనేసుంజారు. పెత్తె పోట్లవర్షమారంభమయింది శాస్త్రిగారుభయభ్రాంతులై వెఱ్ఱిచూపులుచూడడం మొదలెట్టారు ఈ లొల్లిలో శాస్త్రిగారిపిలకమాత్రం అదృశ్యమైంది బ్రతుకుంటే బలుసుకూర తినవచ్చునని శాస్త్రిగారు పలాయనం కొట్టారు. ఇంతటితో శాస్త్రిగారిచాదస్తం పూర్తిగావెగిరిపోయింది. చాదస్తం ఎంతపనిచేసిందో చూశారా?



మద్యపాననిరోధసంఘము

ప్రచారకుల నియామకము

హైదరాబాదునందు మద్యపాన నిషేధసంఘము స్థాపింపబడుటయు అందు ప్రభుత్వోద్యోగులును, తదితరప్రముఖులును కృషి సలుపుటకు పూనుకొనుటయు భావ్యాభివృద్ధికి సూచకము. వీరికృషి ఫలితమున ఈదురాచారము త్వరలో నిర్మూలింపబడునని నమ్ముచున్నాము. ఈయుదువాటుకులోనై ఎక్కువ నష్టము అనుభవించుచున్నవారు తెలుగువారై యున్నారు వీరియందు ప్రచారముజరిగిన మంచిఫలితము త్వరగా తేలునన్న అరగలదు. ఇతర మార్గములతో పాటు జనసామాన్యమును ఉపన్యాసములద్వారా వశీకరణ మొనర్చజాలునట్టి ప్రతిభావంతులగు ప్రచారకులనియామక మెంతయో అవసరమైయున్నది. శ్రీయుతులు శ్యామారావు అరిగె రామస్వామి, ఆదిపూడి సోమనాథరావు భాగ్యరెడ్డివర్మగార్లు ఇదివరకే విషయమున కృషిసలిపి యున్నారు అవకాశము చిక్కినపుడెల్ల ఉపన్యాసములద్వారా తమ కర్తవ్యమును నిర్వహించుచునే యున్నారు. అంధ్రమహాసభలందును, మున్నూరుకాపు ప్రథమ ద్వితీయ మహాసభలయందును శ్రీయుత శ్యామారావుగారు పటములను జూపుచు మద్యపానమువలన గలుగు నష్టములను సుబోధకరముగా నుపన్యసించియున్నారు. ఇవి వినినవారు ఇట్టి ఉపన్యాసముల ఫలితమును ద్రోసిపుచ్చజాలరు. పైసంఘమున కుపాధ్యక్షులుగానున్న రాజాబహద్దరు వేంకటరామారెడ్డి ఒ. బి ఇ గారు పైవారిని ప్రచారకులుగా సంఘపక్షమున నియమించినచో తెలుగు మాట్లాడునట్టి అధిక సంఖ్యాకులందు దివ్యమైన ప్రబోధమును గలిగించినవారలగుదురని సూచించుచున్నాము. ఈవిషయమున వివరించే అభిమానముతో ఒనిచేయుని ప్రోత్సహించినవారగుదురు "ఏకక్రియా ద్వ్యర్థకరీ" అను సామెత సార్థకమగును

సనాతనులకు సవాల్

శ్రీమద్యజన యాజనాది షట్కర్మనిరతులై సనాతన చాతుర్వ[illegible]శ్రమ పరిపాలకులారా! ఇటీవల నా[illegible] సందేహాలు నాకొన్న అనేక సందేహాల[illegible]మా బాధించుచున్నది. అందుకు గోలకొ[illegible]ద్వారా తెలుపుకొనిన తమలో యెవరైనా ఇక్కడికి [illegible] గోలకొండలు [illegible] శంకను నివారింతురనితలంచుచున్నాను. అస్పృశ్యతయేమందురో మనివి చేసుకొనుచున్నాను.

మనము అస్పృశ్యులనబడువారిని [వారినే యిప్పుడు గాంధీశిష్యులంతా హరిజనులంటున్నారు] ముట్టుకోనముకదా. బావులను రానీయముకదా. దేవాలయములలో రానీయముకదా. ఇంతమట్టుకు బాగానే ఉన్నది కాని ఈ హరిజనులు [మనముకూడా ఇదేపదము వాడుదము. మనము లై ఏమిపోయినది?] క్రిస్తానీలో, తురకలో అయినట్లేతే, మనము ఎట్లు ఆచరించుకోవలెను? వారిని ముట్టుకోవచ్చునా? వారు [illegible] వచ్చునట్లైతే అభ్యంతరము లేదా? వారు [illegible] మన పుణ్యావాహవచన మంత్రాలు [illegible] పనిచేయునా చేయవా? దేవాలయములలో రానేరాదుకదా? ఆవిషయములో [illegible] లేదు. వారు వేరేమతములో [illegible] గిర్జాలలోనో, మసీదులలోనో [illegible] కనుక మన ఈవిషయములో [illegible]. కాని మొదటిరెండు విషయములలో [illegible] సెలవి [illegible] అంబేద్కరుపు [illegible] ప్రధాన మనకు [illegible] మార్చుకొంటు [illegible] అర్థము [illegible]

[illegible]

పటేలు పట్వారీల పరీక్ష ఫలితములు

నేను ౧౩౪౩ ఫసలీలో పటేలు పటువారీల పరీక్షలో చేరితిని తదారభ్య యెదురు చూడజూడ దానియొక్క ఫలితము ౧౩౩౮ ఫసలిలో తేలి, అయ్యాదికి ౯వ ఫసలీలో, కొంతకాలము గడచినపిదప "రిసాలా అహకాం మాలేవరంగల్" అనుపత్రికలో మొత్తం ౧౦ గ్రూపులకు గాను, ౭ గ్రూపులలో కడతేరినట్లు తెలియుటచే అసాలులో తిరిగి పరీక్షలో చేరలని. దీనియొక్క ఫలితము ౧౩౪౦ ఫసలీ సాలులో ౭ క గ్రూపు ఆయినట్లును, ఇంకొకటి తప్పినట్లును అని తేలినందున తప్పిన ఒకదానినిగురించి ఆదే సాలులో మరల కూర్చుంటిని నాదురదృష్టమేమోకాని దీనియొక్క ఫలితము కడతేరనది లేనిది విచక్షణతో నుండవలసినదానికి "జరీదాయెలామియా" గెజటులో నా పేరుపైన కలములన్నియు సున్న పెట్టబడియున్నవి దీనినిగూర్చి అవ్వలు తాలూకదారుసాహెబు కచేరికి రిజష్టరీ దరఖాస్తును పంపుకొనియున్నాను ఇంతవరకు జవాబులేదు సుమారు ౪ సంవత్సరములైనది ఈ ౧౩౪౫ సాలులో పరీక్షకుచేరగలందులకు హుకుముజూపింప, గిర్దావరుసాహెబుగారితో జరిగినసంగతియావత్తు మొరపెట్టుకొని ఫలితము తేలనిది యెట్లుచేరుదునన, నాద్వారా తహశీలుదారు సాహెబుగారికి దరఖాస్తుయివ్వడని సెలవిచ్చిరి అప్పుడు వారియజ్ఞానుసారం, వీరిద్వారా తహశీలుకచేరికి వకదరఖాస్తు వ్రాసియివ్వగా దానిపైవీరు "ఫలితము తేలనిది పరీక్షలో చేరుట అసంభవము" అని వ్రాసి తాలూకాకు పకగియున్నారు ఇంతవరకు అతిగతియేమి తేలలేదు పరీక్షదినములు గడచినవి. మాయొక్క పరీక్షఫలితముల స్థితి యీతీరుగానున్నది తక్కువ శిరస్తాలపరీక్షలు యేమి గమనించినను, ఆఖరుపక్షము మాసములలోపల ఫలితములు తేలుచున్నవి మాకర్మమేమిటో తెలియదు. ఫలితములు లేనిది, ముందుజరిగే పరీక్షలో యెట్లుచేరనగును' గాన, యీసంగతిని యీమయులగు అధికారులు గమనించి, తక్కినపరీక్షలలోవలె త్వరిగా పరీక్షఫలితములు తేలునటుల ఏర్పాటు చేయించినయెడల నెంతయు కృతజ్ఞుడ

ఇట్లు విలేఖరి

రిసాల అహకాంలు

"రిసాల అహకాం మాలేవరంగల్" అను పత్రిక యింతవరకు ౧౫ది దినములకొకసారి వెలువడుచుండెడిది దీనిసంవత్సర క్రయము మూడు రూపాయలు, పటువారి, మాలి, కొత్వాలియీ ముగ్గురుద్యోగస్థులు సమానముగా యిచ్చుచుండిరి నెలకు రెండుపేజీలచొప్పున సంవత్సరమునకు ౨౪ పేజీలకే మూడురూపాయల హాలీలుఅగుచో, ఒక పేజీ రెండు అణాలయినది మనము సామాన్యముగా పత్రికలను గాంచుచున్నాము కాని ఒకపేజీ యింత వెలగల పత్రిక గాంచి యెరుగము, ఇక్కడికే ఘోరముగానున్నది అట్టిది మరలమారి, మాసపత్రిక అయినది. ఇందువలన ఒకపేజీ నాల్గు అణాలు అయినది పత్రిక క్రయము చెల్లించుట చాలా దుర్భరముగానున్నది అయినను మాకు క్రమముగ ముట్టవు. సంవత్సరము మొత్తముమీద రెండు మాసపత్రికలు ముట్టుట చాలానుస్లభము పత్రిక వెలమాత్రము తీసుముగా వసూలు చేయించుదురు దీనిఫలితమేమియు మాకు తెనుంచదు. కావున ఉదారమహాశులగు మా యధికారులు, యీదుస్థితినిగమనించి, మొదటిపక్షము క్రయము లేకుండ నుచితముగా పత్రికపంపటమో, లేక రెండవపక్షములు పత్రికపక్షముది మాసపత్రికగా మారినప్పటినుండి సగము వెల తగ్గించి రు ౧-౮-౦ [రూపాయి యెనిమిది అణాలు] క్రయము నిర్ణయించి, యిట్టరకం పైప్రకారం గ్రామోద్యోగులు ముగ్గురినుంచి సమానముగా వసూలుచేయించె యేర్పాటు జరిగించుటయో చేసినయెడల పటేలు పటువారీలు సంతోషముతో నాచంద్రార్కముకు ఋణపడియుందురు.

ఒక విలేఖరి

నైజాంబస్సుల స్టేజినిర్ణయములో కొన్ని అసౌకర్యములు

శంకరంపేట ౨౬-౧౧-౪౫ ఫ.

నైజాంబస్సుసర్వీసు ౨౬ అగస్టు నాటి నుండి హైదరాబాదునుండి జోగిపేట శంకరంపేటలమీదుగా నిజాంసాగరునకు నడచుట ప్రారంభమైనది. అక్కడక్కడ బస్సులు నిలచుటకై స్టేజిసంఖ్య పలకల స్థాపించియున్నారు. ఇవి మైళ్లలెక్కను లేక జనులెక్కువగల స్థలములలో యేర్పాటుగావించినారో యనిన అట్లు కూడా లేవు. ఉదాహరణార్థము ఇదేమార్గమున ౧౩ సంఖ్య స్టేజినుండి ౧౪ సంఖ్య స్టేజివరకు ౫ మైళ్లపైనను ౧౪ సంఖ్యనుండి ౧౫ వరకు ౨ మైళ్లును మరల కొన్ని నాలుగేసి మైళ్ళును ౧౭ నుండి ౧౮ వరకు ౩ మైళ్ళపైనను, ౧౮ నుండి ౨౦ వరకు రెండుమైళ్ళును గలవు ఇక జనులు ఎక్కువస్థలములలో యనుకొందమా ౧౪ స్టేజివద్ద సమీపమున ఒక ఊరైన లేదు మరియు మాఊరుకోడునకు ఒక ఫర్లాంగుదూరమున స్థలమునువిడచి ౧౭ స్టేజి రెండుమైళ్ళ దూరమున ఒకపల్లెటూరున మరొకప్రక్క ౧౮ స్టేజి రెండుమైళ్లదూరమున పల్లెటూరునను గలవు ఈఊరిలో సుమారు ౨౦౦ గృహసంఖ్యకలిగియున్నది. ప్రతిరోజు ప్రతిమోటరునకు ఐదుగురికి మించినజనులు ప్రయాణమగుచుందురు. ప్రతిబస్సునకు టప్పాగూడ గలదు. మోటరు చిన్నబస్సులను పల్లెటూరులలో నిలుచుటకు ఏర్పాటుగావించియు ఈఊరివద్ద స్టేజి లేక బస్సు ౩ నిమిషములైన నిలకడలేకపోవుట ప్రయాణికులకు మిక్కిలి కష్టముగా నున్నది. గాన ప్రభుత్వమువార్గావించి ౧౭ స్టేజి ఈఊరునకు మార్చి ౧౮ స్టేజి ముందుయూరుల కేర్పరచిన జనుల రాకపోకల కెంతయు సౌకర్యముగానుండును.

—ఒక శంకరంపేట నివాసి

శ్రీజగద్గురు ఆదిశంకరుల ప్రచారము

పూర్వముఖిల పర్వములలో దుష్టమతములు వ్యాపించినప్పుడు. శంకరుడు సగుణంశమువనుద్భవించి, శంకరనామమునే ధరించినవాడై చిన ప్రాయమునందే వేదశాస్త్రపురాణ గ్రంధాదుల భావము నుపదేశమాత్రముననే గ్రహించి, తుర్యాశ్రమమునుపొంది ప్రజా శ్రేయస్కాముడై దుర్మతములను ఖండించుచు, షణ్మతముల నుస్థాపించి జగద్గురునామముచే ప్రఖ్యాతిగాంచి పలుదిశలయందుకూడా పీఠములను స్థాపించి శిష్యపరంపరలచే మతప్రచారము చేయించుచు, మతప్రచారమువలన సర్వజను లైహికాముష్మిక సుఖములనుపొందుటకై జనులవలన యధాశక్తి ద్రవ్యమును భిక్షారూపముగా పొందుచు రాష్ట్రజనులవలన భూమియొక్క పన్నును పుచ్చుకొని వారలసౌకర్యార్థమే వినియోగించుచుండెడువారు. ఈనిజాంరాష్ట్ర జనులకు శ్రీ శృంగగిరి పీఠశాఖలగు హంపీవిరూపాక్షపీఠ పుష్పగిరిపీఠము లీరెండుకూడా సంసేవ్యములుపూర్వమునుండికూడా పీఠములు, జనులు, అన్యోన్యాశ్రయముకలవారలు పీఠముల యొక్క సనాతన మహిప్రబోధైక పరత్వబుద్ధిని రాజులుగ్రహించి శిష్యులై దుష్టశిక్షణార్థము రాజ చిహ్నములర్పించిరి. పైయధికారములు పరంపరాగతములగుచుండెను. నిజాంరాష్ట్ర పరిపాలనమందుకూడా పీఠకొన్ని అధికారములుపొందినట్లు పత్రికాముఖమున వెల్లడియైనది. ఆచార్యులవారు పీఠాధిపతులయ్యును, ఆశ్రమధర్మములకు వ్యవహారవ్యవహార విమర్శన లంతరాయములుకల్పించునవేభావముచేత నిజాంజీ, సూబేదార్, సభాపతి మొదలగువారల నేర్పరచి నిమిత్తమాత్రము మతాధికారులై అన్యకాలము నందత్యంతప్రియుడును తత్వోపదేశమునకుయోగ్యులయినట్టియు శిష్యులకాశ్రమమిచ్చుచు ఆచారవ్యవహారములను రక్షించుచుండెడివారు.

ఇట్లుపీఠాధిపతులగా యూపరగణాలయందు సంచారముచేయుచు ప్రాచీనమార్గములనను సరించకుండుటచే ఇతరులయొక్కకార్యభ్యములే ఆచార్యులవారేమి చేయగలరు? వారుకేవలము బ్రహ్మజిజ్ఞాసాపరులు. వారికి ద్రవ్యముతో అవసరమేలేదు మాతాపితరాదులయొక్క రక్షణయూలేదు. భార్యాపుత్రాదు లంతకన్ననూలేరు. ఇట్టివారికేవరుపేక్షయొనగరు? మతములయందలి అధికారులు స్వార్థపరులగుటచేతనే ప్రాచీనమార్గమును తిరస్కరించుచు, ఆచార్యులవారిగౌరవమును పాడుచేయుచున్నారు. [దివాంజీ] మున్నగుఅధికారులు స్వార్థపరులగుటచేతనే మతధర్మములడుగంటినవి, దుర్మతములు ప్రబలినవి. డాక్టర్ భగవాన్దాస్ గారు “పనికిమాలిన సన్యాసులకొరకు కోట్లకొలదిఖర్చు” అనుశీర్షికతో వ్యాసమువ్రాసినపుడు దివాంజీమొదలగువారికించుకైనా లజ్జలేకుండుట విచారకరముగానున్నది. మంత్రి దుష్టుడయినపుడు రాజే దుష్టుడని సామాన్యప్రజలనుకొందురు. వర్తమానస్థితినిబట్టి స్వామివారు పచ్ఛిష్యులచే నెన్నుకొనబడినవారినే దివాంజీగా యేర్పాటుచేయుటవలననే గౌరవము సిద్ధించును. ఎత ధర్మముల నుగాపాడుటకు ఆచార్యులవారె సమర్థులని నానమ్మకము.

ఇట్లు
ప్రజా శ్రేయోభిలాషి,
రామమూర్తి శర్మ.

గ్రామ సమాచారములు

లింగసుగూరు తాలూకాలో కరవు

—

కరవు పరిస్థితులు

ఇక్కడ శీతోష్ణస్థితి బాగుగానున్నది ఆకాశము మేఘములచే నిండియున్నది కాని వర్షించదు రైతులు చాల కష్టపరిస్థితిలోనున్నారు రికూలివాండ్రకు జీవనోపాధికి తెరువులేక ఉపవాసములుంటున్నటుల తెలియుచున్నది పశువులకు పచ్చిక సపుకొరకు నీరోజాలలో దొరకక అవి చాలా క్షీణించిపోయినవి కొన్ని గ్రామములలో నీటిఇబ్బందులు కూడ ఉన్నటుల తెలియుచున్నది

దేవళముఎదుట వ్యాయామ వసతులు

రజతోత్సవచిహ్నముగా ఈగ్రామములో హనుమంతుని ఆలయమునకెదుట వ్యాయామ క్రీడల మైదానము ఏర్పాటుచేయబడినది ఆటలకు సంబంధించిన వస్తువులు కూడా వచ్చినవి ప్రతిరోజు బాలురువెళ్లి వ్యాయామక్రీడల సల్పుదురు,

టప్పాఖానా ఏర్పాటు

రాయచూరు మండలాధికారియగు మౌల్వీ గులాంగౌస్‌ఖాన్ గారు ఇటీవలనే ఊరాగా ఈగ్రామమునకు విజయముచేసి టప్పాఖానా మరియు మెడికలుఆఫీసరుగారి స్థలములోనిమధ్యభాగమున మోటార్లునిలుచుస్థలము ఏర్పాటు చేసిరి. ఇటీవల నేకట్టడములు ప్రారంభించగలవనియు, ప్రయాణికులరాకపోకలకు వీలుగా ఉండునియు తలచుచున్నారు.

...మమున వారమునకొకసారి జరుగు ...లో చెల్లంగాని, రేకుల ఓడ్లుగాని ... వర్షాకాలమునను వేసవికాలము ...రస్తులు చాలా ఇబ్బందులపాలగు ...ము. తాలూకాబోర్డువారుశ్రద్ధవహించు అవసరము.

వ్యవసాయశిక్షణము

అనుమానములకుపూర్వము ఇక్కడికి దయచేసిన విద్యాశాఖాధికారియగు మౌల్వీ పజల్ మహమ్మదుఖాన్ గారు యిక్కడనున్న ప్రభుత్వపుతోటను, మాధ్యమికబాలుర వ్యవసాయశిక్షణకు కావలసినదని ప్రభుత్వముగానడిగి భూమ్యాదాయశాఖవారినుండి ఆతోట పాఠశాలకై ఇచ్చివేసినారు ఇక మీదట విద్యార్థులకువ్యవసాయశిక్షణ నొసగుటకు ప్రభుత్వము వారి అనుమతికై ప్రయత్నములుజరుగుచున్నవి. ఇకనుఅనుమతిరాలేదు ఈసంవత్సరము చెఱకుకుథరియు వివిధములగు కూరగాయలచెట్లను తోటలో వేయించిరి.

గ్రామసౌకర్య నిర్మాణసంఘ పునరుద్ధరణ

ఈతాలూకాలో స్థానికులగు కొందరిని సభ్యులుగా ఏర్పరచి సౌకర్యార్థము ౨ క సంవత్సరము ఏకసంఘము ఏర్పరచిరి అప్పట్లో ఈతాలూకాలోని గ్రామగృహములు కట్టించుకొనుటకును బాగుచేయించుకొనుటకును వలయుసౌకర్యములు సమకూరినవి. కాని అసంఘమును కొన్ని కారణములచేఎత్తివేసిరి ప్రస్తుతము ఇది వరకువలెనుండు సౌకర్యములులేకుండుటచే రైతులు కష్టపడుచున్నారు విద్యాధికులు గ్రామరైతులపై కరుణవహించి ఈవిషయమునశ్రద్ధ చేసి ప్రభుత్వమువారిచే మొదలిపెట్టుకొనిన ఫలితము లభింపగలదు.

దొంగలలేఖ

—

కొండుకరు గ్రామము పర్గితాలూక మహబూబునగరము జిల్లాకు సంబంధించియున్నది. తేది 26-11-45 ఫసలిరోజు మంగళవారము పోస్టుద్వార అకస్మాత్తుగా ఒకజాబు రామ్ జేక్రి గొంగల బుచ్చప్పగారి యింటికివచ్చియున్నది. అందులో ఒక విచిత్రమైన సమాచారము వ్రాయబడియున్నది ఏమనగా మేము మీయింటికి అరుదెంచి మీయిల్లు దోపిడిచేయగలను కనుక మీరు భద్రముగాయుండవలసినది పోలీసువారలనుగూడ యింటిచుట్టు కావలపెట్టుకొనవలసినది నేను చిట్యాలఅనుగ్రామము దోసినవాడను. గాని పత్త్రము వ్రాయబడిన వారిపేరులేదు. యీవిధముగ పుత్త్రమువచ్చుటచేగ్రామస్థులందరు చాల భీతాహములతోగూడి మరియు యింటివారు రోదనముచే వెలవెలబోవుచున్నారు.

—

భువనగిరి

—

(స్వ వి.)


—

ఓంకారపాఠశాల బాలురచే కృష్ణలీలా నాటకప్రదర్శనము

— —

ఈభువనగిరియందు బాగాయితియిలాకాలోని శనివార భజనమందిరముయెదుట శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భమున శ్రీయుత ఉత్పలవెంకటరావుగారిచే రచియింపబడిన శ్రీకృష్ణలీలా నాటకమును వారి బడిపిల్లలచేతనే ప్రదర్శింపజేసిరి, ఈమధ్యనే యిచటికివచ్చియుండిన శ్రీలక్ష్మిగానసనాటకసభనుండి చీలిపోయిన శ్రీ జి రామమూర్తి, ఖమ్మంమెట్టుగారును వి ఆర్ శర్మగారును మంచినేర్పుతో తయారుచేసిన కిటాద్యలంకార లచేతను బాలురు పిన్నవయస్కులగుటచేతి నీనాటకము ప్రేక్షకులను మిక్కిలి యాకర్షింపగలెను ఆనేకుల ప్రోత్సాహముపైన జి రామమూర్తిగారి సహాయమున రెండవసారి ౧౯-౧౧-౪౫ తేది నాటకసభవారి థేటరునందే ప్రదర్శింపబడెను ఈసారి పిల్లలు తమనృత్యముచేతను తేసలాలుకు పాటలచేతను ప్రేక్షకుల నద్భుతముగా నాకర్షించిరి. అందుముఖ్యముగా శ్రీకృష్ణపాత్రధారియగు వెంకటరావు నీయగల్ యను పదేండ్లబాలుని యాటలు పాటలు సర్వజనుల నాహ్లాదపరుపగలెను. ఇందు జి రామమూర్తిగారు కంసపాత్రను వి ఆర్ శర్మగారు అక్రూరపాత్రను ధరించి నేర్పుతోపనిచేసిరి. టికటుపెట్టినను ప్రేక్షకులు థేటరునిండిపోయిరి. అదాయమువంతయు లక్ష్మీగాన నాటకసభనుండి చీలిపోయి నిరాధార స్థితియందున్న జి రామమూర్తి వి ఆర్ శర్మగారల సహాయార్థమై యొసంగబడెను ప్రేక్షకులందు రెండువందలకుపైగా ఫ్రీటికటువారుండుటచే నాటకమునందు పాత్రధరించిన పిల్లల బహుమానములకుగా కొంతధనము చందాచేయబడుచున్నది మొత్తముపైన ఖ్యాతిబడియైన ఓంకారపాఠశాలపిల్లలనాటకము అనేకుల హృదయములందు నూతనోత్సాహము గల్పించెను. అప్పుడే సర్కారిబడిపిల్లలు నొకనాటకమును గంజాలోనివారొక నాటకమును తయారుచేయుచున్నట్లు వదంతులు ప్రబలుచున్నవి.

—



గోలకొండ పత్రిక

ధాత నామ సం॥ అధికభాద్రపద బ॥ ౭

సోమవారము

మన విద్యాసమస్య

తుదకు భగీరథ ప్రయత్నములచేతనేమి ఈశ్వర వరప్రసాదముననేమి గంగావతరణము అయినది. మనరాష్ట్ర విద్యామహాసభకు సెలవుదొరకనే దొరికినది ఇటీవల బయటిపత్రికలలో కొంత ఘోష కలిగినది. మనప్రభుత్వమువారు విద్యాసభలకుకూడ సెలవీయరనియు ఇదిచాల అన్యాయమనియు నాయకులును పత్రికాధిపతులును కొందరువిమర్శించిరి. కాని అంతయు యథార్థముకాదు. మనప్రభుత్వమువారు అధ్యక్షునివిషయములోనే తమసమ్మతిని నిరాకరించియుండిరి బయటివారిని వలదనిరి. ఇంటివారిలో రామచంద్రనాయక్ బారిష్టరుగారిపేరును సూచించగా తమయసమ్మతిని వెలిబుచ్చి ఇంకొకరిని సూచించుమనిరి. మరల కాశీనాథరావువైద్య అడ్వకేటుగారిపేరు సూచించగా ప్రభుత్వమువారు వెంటనేసెలవిచ్చిరి రాష్ట్రమందలి వైద్యాగారిని విద్యావంతులందరు బాగుగానెరుగుదురు. మహారాష్ట్ర నాయకులలో వీరుమంచి పేరుగడించినవారు. ఇంతలో సభజరుగుట కేర్పాట్లు చేయుచున్నారని వినుచున్నాము. ఈసందర్భములో మహాసభవారి కర్తవ్యమేమిటి-మనఅవసరములేవియో సూచించుట అసమజసము కానేరదు

అన్నిసమస్యలలో విద్యాసమస్య అగ్రస్థానము వహించునట్టిదని పడమటను తూర్పునను అందరును నొప్పుకొనినారు. విద్యాసమస్య పరిష్కరింపబడిన తక్కిన సమస్యలన్నియు పరిష్కరింపబడును. అందుచేతనే యీ ౬౦ పండ్లనుండి నాగరికతనొందినట్టియు స్వతంత్రముగా నుండునట్టియు దేశములో దీనిపై తీసికొనినంతశ్రద్ధ దేనిపైన ...నలేదు. ౩౦ పండ్లనాడు మనవ ...గ్రంథకారములో తడవుకొను ...ఇప్పుడు ఏషియాఖండము వహించినది. నూ ...రుండికిపైగా విద్యనే ...రు. ౨౦పండ్లక్రిం ...డిన రష్యాదీ ...నికి- ...డ్లనుండియే యీవిషయమున శ్రద్ధవహించుటచే ఆదేశములలోనిప్పుడు విద్యరానివారు నూటికేయిద్దరో ముగ్గురోమాత్రమే మిగిలియున్నారు.

కాని మనహిందూస్థానములో నిప్పుడు నూటికివిద్యవచ్చినవారు ౮మంది మాత్రమేయున్నారు. మన హైద్రాబాదురాష్ట్రములో నూటికి ౫ మందిమాత్రమే. అందుమరల మన తెలంగాణామంత అధ్వాన్నముగానున్నది. కేశవఅయ్యంగారు మనరాష్ట్రపు ఆర్థికవిచారణచేసి ప్రకటించిన పెద్దగ్రంథాలలో వరంగల్లు సంపుటములో నిట్లువ్రాసిరి.

"The Telingana ryot stands in great need of education, in the broadest sense of the term, to dis abuse him of his inprovidence and drink, of his poor health & poorer self respect."

"తెలంగాణా రైతుకు విద్యను—దానిసంపూర్ణ నిర్వచనరీత్యా—ఇప్పించవలసినముఖ్యావసరమైయున్నది. ఏలనన తెలంగాణారైతును దుర్వ్యయముల నుండి వదలించి త్రాగుబోతుతనము నుండి తప్పించి, అనారోగ్య దారిద్ర్యముమండి రక్షించి, అంతకన్నను హీనతచెందిన ఆత్మగౌరవరాహిత్యమునుండి మేల్కొలుపవలసిన అవసరము చాల కలదు" అని దీనిభావము.

ఈవిషయమును బట్టిచూడగా తెలంగాణాజనులకు విద్యయొక్క ఆవశ్యకత అత్యంతముగాకలదు. మన ప్రభుత్వమువారిప్పు డేటేట ౧ కోటి రూపాయీల వరకు విద్యపై వ్యయము చేయుచున్నారు. అట్లుండియు విద్య వ్యాపించకపోని కారణమేమి. దీనికేమైన తగినచికిత్సకలదా లేదా? ఇదియే ముఖ్యాతిముఖ్య సమస్య ఈవిషయమును—ఈజాడ్యమును గుర్తుపట్టనిది ఎన్నితీర్మానములు చేసినను ఎన్ని ఉపన్యాసములు చేసినను లాభములేదు. మన మున్నచోటనే యుందుము. లేదా ౧౦ సంవత్సరములకు నూటికొక్కరువంతున విద్యావ్యాపకమైన అగును. అనగా వేయేండ్లు బూజుపట్టును. ఇతర దేశములలో ౨౦-౩౦ పండ్లలో అత్యంతముగా విద్యవ్యాపించుటకు కారణమేమి. మనరాష్ట్రములోను బ్రిటిషిండియాలోను వ్యాపించకపోవుటకు కారణమేమి? బ్రిటిషిండియాకన్న మన ప్రభుత్వమువారు ఆదాయములోని దామాషాపై హెచ్చుగానే ఖర్చుపెట్టుచున్నారు. ఈ పరిస్థితులకు కారణములుండి తీరవలెను.

ఈకారణములెవ్వియో కనుగొనుటకు బ్రిటిషిండియాలో ఒకపద్ధతికనిపెట్టినారు. ఆ ప్రభుత్వమువారొక కమిషను ఏర్పాటుచేసి ప్రతిముఖ్యస్థలమునకు పోయి ప్రతిసంస్థనుచూచి ప్రతి ప్రజాహితసేవకుని పిలిపించి విచారణచేసి తమఅభిప్రాయమును ప్రకటింతురు. అటుతర్వాత దానిపై అమలుచేయుదురు మన రాష్ట్రములోను అట్టికమిషను ఏర్పాటు చేసి సరియైన పద్ధతులపై విచారణలు గావించిన బాగుండును

ఇప్పుడు మాకుతోచిన కారణముల సూచన మాత్రముగా నుదహరింతుము. మన ప్రభుత్వద్రవ్యము సరియైన పద్ధతిపైన వినియోగించబడునో లేదో విచారించుట మొదటి కర్తవ్యము. విద్యాశాఖపై ఖర్చుచేయు దానిలో సూళ్ల బంగళాలకు, గ్రంథాలయములకు, ప్రొఫెసర్లకు, విలాయతికిపోవు విద్యార్థులకు, తర్జుమాలకు, అచ్చులకు, విద్యార్థుల వేతనములకు, పత్రికలకు, మున్నగువానికివ్యయముచేయబడును. ప్రైమరీవిద్యకుతక్కువగాఖర్చుఅగును. కళాశాలలకుఅపారముగాఖర్చుఅగును. విలాయతువ్యామోహము మన దేశవాసుల నింకను నెన్నిశతాబ్దములు బాధించునో తెలియదు. విలాయితీలో వేనవేలుసర్కారీద్రవ్యము ఖర్చుపెట్టిమరలవచ్చి పెద్దపెద్దపదవులుపొందినవారురాష్ట్రమునకేముపకారముచేసినారో, ఏమిక్రొత్త విషయములుకనిపెట్టినారో, ఏమిఆర్థికస్థితులనువృద్ధిపరచినారో, ఏమిపరిశ్రమలనుస్థాపింపజేసిపనిచేసినారో మాకంతగా తెలియదు.

ఏదియెట్లున్నను ప్రైమరీస్కూలువరకు వెంటనేనిర్బంధప్రారంభవిద్యను స్థాపించుటయొకమార్గము. మరియుగ్రామములలోనిపాఠశాలలసైమమార్చుటచాల అవసరముగానున్నది. మనకుఇంగ్లీషువారేర్పాటుచేసినటైమేప్రధానమైపోయినది. వారికనుకూలమగుటైము వారికనుకూలమగుఎండకాలముచలికాలము సెలవులు మనకనుకూలపడవు- ఎండకాలములోనేపల్లెలవారికి పనిపాటలుండవు చలికాలములో పనిపాటలువిశేషము. కావున సెలవులు మార్చవలెను-మరియుటైముకూడపగలుపనిచేసికొని ప్రొద్దున సాయంత్రముచదువుకొనుట కవకాశముండవలెను-రాత్రిపాఠశాలలువిరివిగానుండవలెను-వయోజనవిద్యకుముఖ్యమయిన ప్రోత్సాహముకావలెను-సినిమాలద్వారా గ్రామగ్రామమునందువిద్యాబోధ చేయవలెను- ఇప్పుడు ప్రైమరీపయి ఖర్చు చేయునంత మూడంతల ద్రవ్యముప్రైమరీకుఖర్చుపెట్టవలెను. విలాయతీ వేతనములు తగ్గించవలెను. బొత్తిగా ఎత్తివేసినను నష్టములేదు. ఏలన ఇంతవరకు దానివలన లాభముకనబడలేదు. మరియు మనరాష్ట్రమును బదనాము చేసిన ౧౩౩౮ నాటిఖాన్గీపాఠశాలలగస్తీ రద్దుకావలెను. ప్రజలెచ్చటెచ్చట విద్యాసంస్థలు స్థాపింతురో అచ్చటచ్చట ప్రభుత్వము ద్రవ్యము విరివిగానియ్యవలెను. స్త్రీవిద్యకై ప్రత్యేకశ్రద్ధవహింపవలెను. వారికి మాతృభాషలోనే (అనగా ఉర్దూమాత్రమేకాదు ముసల్మానులకు ఉర్దూ మహారాష్ట్రులకు మరాటీ, కన్నడీలకుకర్నాటకము తెలంగాణావారికి ఆంధ్రము) విద్యచెప్పించవలెను. మనసుల్తానుబజారులోఆంధ్రోన్నత బాలికాపాఠశాలలవంటివి జిల్లా జిల్లాకొకటైన నుండవలెను అట్టిపాఠశాలలను పూనాలోని స్త్రీవిద్యాపీఠమునకు అప్పగించక మనఉస్మానియా విద్యాపీఠమునకే చెందునట్లుచేయవలెను ఇంతవరకు ఆంధ్రోన్నత బాలికాపాఠశాలకు ప్రభుత్వమువారొక దమ్మిడీయైనను ఇయ్యనప్పుడు ప్రభుత్వద్రవ్యము సరిగా వినియోగింపబడుచున్నదని యెట్లు చెప్పవలెను. మనవిద్య శీఘ్రముగా వ్యాపించవెందుకోఅని చేతులుపిసికికొనుట యికెందులకు. ఎవటనే సాధ్యశోధ్యదాహరణముండగా.

మాతృభాషా బోధ విద్యాసమస్యకు ముఖ్యప్రాణవాయువు ఎంతవరకన్యభాషలలో మనదేశమందుగాని ఏదేశమందుగానీ విద్యచెప్పింప బడుచుండునో అంతవరకు విద్య వ్యాపించనేవ్యాపించదు. ఇదిశిలాశాసనము. మరియు ఎంతవరకు ప్రభుత్వమునకును ప్రజలకును పరస్పరవిశ్వాసము, పరస్పరప్రీతి పరస్పరసానుభూతి యుండదో అంతవరకుకూడ విద్యావ్యాపకము చీమనడకకన్న తిన్నని నడకతోనడచుచుండును. స్వతంత్రదేశమందుగాని పరతంత్ర దేశములందుగాని ప్రజలదృక్పథమును ప్రభుత్వమువారు సదాగమనించుచుండవలెను. జనబాహుళ్యమేమి గోరుచున్నదో విచారించుకొనవలెను. దానికొరకే ఇంగ్లాండులోగాని ఇండియాలోగాని హైదరాబాదులోగానివిపటియాలలోగాని సభలయొక్క ఆవశ్యకత. సభలుచేయునిది ప్రభుత్వము వారింటింటికిపోయి జనులకోరికలను విచారించరుకదా ప్రజలును ఒక్కొక్కరుగా సర్కారీకచ్చేరీలకుపోయి దరఖాస్తులిచ్చుకొనుచుండ జాలరుకదా! అట్టిచో విద్యా సభలకుగాని తుదకు సక్రమమైన రాజకీయసభలకైనగాని గస్తీ ౫౩ తోఏమి అవసరము.

ప్రభుత్వమువారు ఎంతసద్భావము కలవారైనను ప్రజలకిష్టమును లేనిబాధలులోనంచినదానిని చాలకాలము సహించుకొనజాలరు తండ్రిచివారైనను కొడుకును (బాగుపడనియేయనుడు) సదానిర్బంధించుచున్న కొడుకు పెద్దవాడైననాడు చేతనైన ఊరుగబడును లేకుండిన దగ్గరినూతిలోనో యింటి దూలము క్రిందనో ఆత్మహత్యగావించుకొనును ప్రభుత్వప్రజలకును ఇదేనీతివర్తించును కావున ప్రజల అభిప్రాయప్రకటన మవసరము అయితే ప్రజలును పదిమంది మెచ్చుకొనట్లుగా న్యాయబద్ధముగా సబబుగానుండునట్టి అభిలాషను ప్రకటించి ప్రభుత్వముతో సహకారముచేయవలెను.

విద్యావిషయికమై వ్రాయవలసినది పారము ప్రకృతమింతమాత్రము సూచించి మరొకమారు తక్కనవిషయములు చర్చింతుము

విద్యార్థులనుపంచులుగా పిలిపించరాదు

నగరరక్షక శాఖాధికారిఆజ్ఞ

పైన పోలీసు సంబంధమైన దురంతముల పంచనామా చేయునప్పుడు విద్యార్థులను పంచులుగా పిల్పుచున్నారు. దీనిచే విచారణ తీక పరీక్షలసమయములో విద్యార్థులకు విద్యకు చెడుచున్నది. కావున ఇకమీదవిద్యార్థులగువారిని పోలీసుయోగములలో పంచులుగా పిల్వరాదని హైద్రాబాదు నగరరక్షక శాఖాధికారులు ఆజ్ఞాపించినారు

శ్రీ వేణుగోపాల ఆంధ్రభాషా నిలయము

సుల్తానాబాదు

కరీంనగరము జిల్లాలో చేరిన సుల్తానాబాదు తాలూకాయందు వేణుగోపాల ఆంధ్రభాషా నిలయము, సుమారు తొమ్మిది సంవత్సరముల క్రితము స్థాపించినను, మందగతిని నడుచుండెను, సుమారుమూడు సంవత్సరములనుంచి, శ్రీయుత వేణుగోపాలరావుగారు శ్రద్ధగైకొనుటచే, అభివృద్ధికివచ్చుచున్నది. యింకను అభివృద్ధికిరావల సియున్నది. గ్రంథాలయమున పుస్తకముల సంఖ్య ౩౦౦ గలదు. రహబరెదక్కన్, రయ్యతు అను ఉరుదుపత్రికలును, గోలకొండ, కృష్ణా తెనుగుపత్రికలును, మాత్రమే వచ్చుచున్నవి. నిలయమునకు, శికింద్రాబాదువాస్తవ్యులగు, గుండా కృష్ణమూర్తి గుప్తగారు ఒక సంవత్సరము వరకు, ఆంధ్రవారపత్రికను పంపుటకు వాగ్దానమిచ్చుచు, గతవారముపత్రికను పంపించియున్నారు. నిలయమునకు స్వంతభవనమున్నది, నిలయమునకు, కార్యదర్శి పల్లా రాజేశ్వరరావుగారు, వేణుగోపాలరావు వకీలుగారును, గలరు. వీరలుచాలా యుత్సాహవంతులును, ఆంధ్రాభిమానులు, విద్యాభిమానులై యున్నారు. వీరలకు స్థానికసోదరులు తోడ్పడెదరని నమ్ముచున్నాము

నగరారోగ్యము

హైద్రాబాదునగరములో గతవారము మూడుప్లేగు మరణములైనవి. అందురెండు లాల్‌దర్వాజాలో అయినవి ఒకటి బేలాచందూలాలులో.

ఈవారములో ప్లేగు ఎలుకలు పడలేదు. ౨౧౯౭ గురికి టీకాలుతీయబడినవి

ఇన్నిమఃకరోగాలు, కలరా, స్ఫోటకము, రోమిష్టు లేమిన్ని లేవు.

వార్తా ప్రకటన

గ్రవర్నమెంటు ప్రకటనశాఖవారిట్లు తెలుపుచున్నారు —

పసిఫిక్ సర్వదేశశాంతి ప్రదర్శనము (Pan pacific Peace exhibition) జపానులోని నిగోయాపట్టణములో ౧౯౩౭ సం॥ర వ సంవత్సరములోజరుగును. బ్రిటిషుఇండియాకును జపానుకును మధ్యనుండు ఓడరేవులనుండి ప్రయాణికులను తీసికొనిపోవు ఓడలవారితో తగ్గింపురేటుకై వ్యవహారములు జరుగుచున్నవి

ప్రదర్శనమునకు దేశదేశవస్తువులు పంపవచ్చును, వివరములకు బొంబాయిలోని జపాను కన్సల్ జనరల్ ద్వారా తెలిసికొనవచ్చును.

మృత సంస్కారమునందు మధుపానము నిషేధించుట

కీ॥ శే॥ కొత్తపల్లి జగ్గయ్య మృత సంస్కారము

హైద్రాబాద్ ఫీల్‌ఖానా వాస్తవ్యులైన కీ॥ శే॥లు కొత్తపల్లి జగ్గయ్యగారు శనివారం దిని ౨౨ నవెంబర్ ౧౯౩౫ సం.[౨౯-౦౮-౧౩౪౫] నాడు పరలోకగతులైరి వారి మృతకళేబరము ఆదివారంరోజు దహనముచేయబడెను. వారి మృతసంస్కారమునందు పూర్వాచారము ననుసరించి మధుపానమువాడుటయా? లేక ప్రస్తుత నాగరికత ననుసరించి జాతీయ సంఘము తీర్పరిచినపద్ధతులతో మధుపానమునిషేధించుటయా? యని రెండుసంశయములు గలిగెను. వారికులజములోనే భిన్నాభిప్రాయములుగ లుగజొచ్చెను. కొద్దిమంది పూర్వాచార పరాయణులు వారిమూఢవిశ్వాసములను వెల్లడిచేయుచు, అట్టిసంస్కారములయందు మధుపానముతప్పక వాడవలెననియు అట్లు చేయనియెడల మృతినొందినవారి జీవము మరియుసంస్కారమునకువచ్చిన బంధుమిత్రుల మనసు తృప్తిగాదని నుడివియుండిరి. కాని సంఘసమావేశములలో సాగ్గొని ఉపన్యాసములను విన్నటువంటి బంధువులు కొద్దిమంది అట్టిఆచరణకు వ్యతిరేకించిరి ఈవిషయము వచ్చినవారిలో వ్యాపించి కొంత గుసగుసలకు కారణమాయెను. శవమును స్మశానభూమికి తీసుకొనిపోబడెను సుమారు రెండువందల పురుషులును పెక్కుస్త్రీలు వచ్చియుండిరి దహనాది సంస్కారములు జరిపిన తరువాత నచటనొకచోట అందరు సమావేశమైరి మ॥రా॥శ్రీ మాదాసు కిష్టయ్యగారి ఆధిపత్యమున మధుపానముగురించి ఉపన్యసింపబడెను అతడు అతివినయముగా కొన్నిఉదాహరణలనిచ్చుచు, అచ్చటి బంధుజనులకెల్ల ఆవిషయములను స్పష్టపరిచి మృతసంస్కారములయందు మధుపానమువాడుట యోగ్యతగాదని దృఢపరచిరి పైవిషయము మ॥రా॥శ్రీలాతు మాధవరావు మరియు మ॥రా॥శ్రీ కారింగుల సత్యనారాయణగారిచే బలపరుపబడెను వీరిద్దరు చెప్పినటువంటి కొన్నినీతులు వారివందరిని త్యాగమూర్తులుగా మార్చెను. అచ్చటనున్న బంధువులెల్లరును పైవిషయమును ఏకగ్రీవముగా బలపరచిరి ఇంతేకాక యీవిషయము యికముందును జరుగబోవు మృతసంస్కారములయందు తదితర కార్యములందుకూడ మధుపానమును ఖండించవలయునని కొంతమంది అచ్చటి పెద్దలు చెప్పియుండిరి. అట్టివారికిని మరియు యీకార్యమును శాంతముగా జరిపినందుకు కొత్తపల్లి యీశ్వరయ్యగారికి కాపుసంఘము తరపునుండి నాకృతజ్ఞతలు

ఇట్లు

శికింద్రాబాద్ ౩౦-౧౧-౧౯౩౫ { నారదాసు రాజయ్య కాపు సంఘసభ్యుడు.

పశువుల మేతకరవు

స్వ. వి.

మొగిలిగిద్ద ౨౭-౧౧-౧౯౩౫.

చేనులకు పురుగు

వానలులేక పునాసచేనులు వాడిపోవుచుండెను. కాని భగవదనుగ్రహమువల్ల గతనవంబరమునుండి క్రమముగా మూడు దినములు వర్షములు పడుటచే చేలు కొంచెము బాగుగా అయినవి. ఆముదం చేనులకు వరిచేనులకు పురుగు తగిలినది.

పశువుల మేతలేదు

పశువులు మేయుటకు భూమిపై గడిలేక చాల కష్టముగానున్నది. పోగుచేసి పెట్టిన మేత అయిపోయినది. వాడుక ప్రకారము మేతకొరకు ప్రత్యేకముగా వేసిన జొన్న చేలుకూడ అయిపోయినవి. ఇకముందు పశువులకు మేతకొరకు ఏమిచేయవలయునో తోచుటలేదు.

రైల్వే బస్సు

౨౦-౧౧-౧౯౩౫నుండి పర్గీనుండి పొదునగరంపోవు రైల్వేబస్సు ఇదేమార్గముగా పోవుచున్నది. ఆబస్సు చిన్నగానున్నది. ప్రయాణికులు కూర్చుండుటకు స్థలము లేక నిలవలసివచ్చుచున్నది.

ఇచ్చట బసు స్టేజీ నేర్పాటుచేయుటకును, మరియు కిరాయ తక్కువ చేయుటకును గ్రామస్థులు ఒక విజ్ఞాపనపత్రమును రైల్వేఅధికారి వద్ద పెట్టుకొనినారు.

అసత్య ప్రచారము కద

పోయినశుక్రవారం (౨౫ మెహరు ౧౩౪౫ ఫ.) నాడు నైజాంకాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ కామేశ్వరరావుగారింట్లో జగద్గురు శంకరాచార్య శ్రీశివలింగ పీఠాధిపతికి పాదపూజ జరిగింది. ఆసందర్భంలో ఆనేకులుపెద్దలు ఆహూతులై వచ్చారు. వారిలో డాక్టరు ఒరిసాటి వెంకటరమణయ్యగారు, నైజాంకాలేజీలోనేప్రొఫెసర్ ఆయిన శ్రీయుత కురుగంటి సీతారామయ్యగారుకూడా వచ్చిఉండిరి. నేనుకూడా పూజచూడడానికి పోయిఉంటిని.

శ్రీస్వామివారు స్నానానికి లేచిపోయినారు అప్పుడు వచ్చినపెద్దలు అందరులోపల స్వామివారి దేవతార్చన చూచుటకై లోపలికిపోగా అందరితోకూడా నేనున్ను పోతిని. నామిత్రులు ఒకరు (వారిపేరు మూర్తిఅని తెలిసికొన్నాను. నన్నుకదిలించి, "ఏమండి దేవతార్చన పూజా బాగాచూడిండి, మళ్లీ రేపుపత్రికలో ఎక్కిచ్చడానికి"అని అనిరి. కురుగంటిసీతారామయ్యగారు ఆమాటఅందుకొని తమాషాగా "తప్పులతోకూడా ఎక్కిచ్చడానికి "అనిపలికిరి. ఇంతలో డాక్టర్ రమణయ్యగారు, ఏతాలోచనతోనోఏమో, మొన్నమొన్ననే జరిగిన అఖిలాంధ్రకథకుల సమ్మేళనాన్ని ప్రస్తావించి, ఆ సమ్మేళనంలో అధ్యక్షులవారు కథకులపేర్లలో తమపేరుచేర్చి ఉన్నా, గోలకొండ పత్రికవారు మాదపాటి హనుమంతరావు సురవరం ప్రతాపరెడ్డిగార్ల పేర్లను ప్రకటించి తమపేరుమవదలుట ఎందుకు?"అని ఆక్షేపించుచు, బహుశా తాము నిజాంరాష్ట్రాంధ్రులము కానికారణంచేతనో యేమో అని తామే సమాధానముచెప్పి నవ్విరి. కురుగంటి సీతారామయ్య గారు ఆవిషయాన్ని వివరించి చెప్పకోరగా, డాక్టరు రమణయ్యగారు, జరిగిన అఖిలాంధ్రకథకుల సమ్మేళనలో అధ్యక్షులవారు బ్రిటిషిండియాలో కథకులపేర్లను నిజాంరాష్ట్రంలో కథకుల పేర్లను చెప్తూచు తమ (డాక్టర్ రమణయ్యగారి) పేరుకూడా చెప్పిరనియు, గోలకొండపత్రికవారు ఆ పేరును వదలివేసిరనియుచెప్ప నవ్విరి, మొదట మూర్తిగారు, అయితేమీపేరు నిజాం రాష్ట్రాంధ్రుల్లో లేకపోవడమే కాకుండా, "గోలకొండ"వారిచేత బ్రిటిషాంధ్రుల్లోనించికూడా తీసివెయ్యబడ్డదన్నమాట అనిరి. మరలరమణయ్యగారును సీతారామయ్యగారును నవ్విరి.

కురుగంటివారు తాముకూడా ఏదోఒకమాట వేసిరేగాని తమప్రొఫెసర్ దర్జా సెలవవనికాబోలు, పైజెప్పిన కథకుల సమ్మేళనంలో తమఉపన్యాసాన్ని రిపోర్టుచేయడంలో "గోలకొండ"పత్రికవారు వరుసగా అన్ని విషయాలు వరుసగా రిపోర్టుచేసినారు కాని, ఒకటిరెండుచోట్ల రిపోర్టు తాము చెప్పినదానికి భిన్నంగా ఉన్నట్లు తాముచూచినాము అనిరి. నేనుఎక్కడెక్కడనండీ చెప్పగలరాఅని అడిగినాను. సీతారామయ్యగారు తమకు అదంతా అప్పడు జ్ఞాపకంలేదనిన్నీ ఒకటిరెండు చోట్ల రిపోర్టు తప్పైనట్టు తాముచూచియున్నామని చెప్పిరి.

డాక్టర్ రమణయ్యగారు వెంటనే "గోలకొండ"పై ఇంకొకసొద్దు పెట్టుచూ, శ్రీయుత విశ్వనాథ సత్యనారాయణ గారికి సుల్తాన్ బజారులో డాక్టర్ రామమూర్తి గారి ఇంట్లో జరిగిన సన్మానాన్నిగురించి "గోలకొండ" పత్రిక స్వకీయవిశేషరి రిపోర్టుచేయుచూ--కవిగారికి జరిపించలిచ్చినట్లు వ్రాసిరేగాని శాలువా ఇచ్చినట్లు వ్రాయలేదు. రెడ్డిహాస్టలులో ఆంధ్ర యువకులు నాటకపదర్శనలు ఇచ్చినట్లువ్రాసినారు అని ఆక్షేపించిరి, ఈప్రకారం తమమీద గోలకొండ పత్రికవారికి ఇంతనిరసనభావం ఎందుకుఅని కొంతవచించిరి. సీతారామయ్యగారు అయితే మీపేరు, మీరుచేసినపనులు గోలకొండపత్రికలో ఎక్కడాలేవనిగా మీఆక్షేపణ అనిరి. ఇట్లు అనుమాసంభాషణముండెను.

నేను రమణయ్యగారితో [illegible] పత్రికను తెచ్చి గోలకొండపత్రికలో జరుగలేదు. అని అంటిని. రమణయ్యగారు నేను గోలకొండపత్రిక కటింగ్సు తెచ్చి మీకు చూపించగలను అని అనిరి. నేనున్ను మీకు "గోలకొండపత్రిక చూపించే రుజువుచేయగలను"అంటిని. ఇట్లు సంభాషణముగిసెను.

నిజం ఏమిటి?

ఇంతకూ నిజంవిచారిస్తే, ౨౫ మెహరు ౧౩౪౫ ఫ తేదీ పత్రికలో రిపోర్టుచేయబడ్డ శ్రీయుత నందగిరి వెంకటరావుగారి ఉపన్యాసంలో డాక్టరు రమణయ్యగారిపేరు స్పష్టంగా ఉంది. కొత్తగ తమ పేరు బ్రిటిషు ఆంధ్రకథకుల్లోగాని నిజామాంధ్ర కథకుల్లోగాని లేకపోయెనే అనేదిగులు రమణయ్యగారికి ఉండవలసినపనేలేదు. అసలు న్యాయంవిచారించినా నందగిరి వెంకటరావుగారి ఉపన్యాసంలో పేర్లు నిర్బంధంగా ప్రకటించవాల్సిన బాధ్యత సంపాదకునికి లేదు. ఎవరో కొందరి పేర్లుమాత్రము చెప్పి తక్కినవార్ల పేర్లను "వగైరా"తో సూచించితే చాలు. అటువంటిది రమణయ్యగారిపేరు ప్రకటించినకూడా "గోలకొండ" వారు తమయెడ కృతఘ్నులనుపించు కొనుటకంటె విచిత్రం ఇంకొకటి ఉంటుందా? బహుశా ఈప్రకారంగా "గోలకొండపత్రిక" చదువుచుండని వారలకు దానిపై దురభిప్రాయము కలిగించుట వారియత్నం కాబోలు' రమణయ్యగారు దీనికంతటికి బహిరంగంగా ఏం సమాధానం ఇస్తారో చూడవాలె.

కురుగంటివారు ఊరికే ఉండకుండా తమ ఉపన్యాసాన్ని సరిగ్గా రిపోర్టుచేసలేదు గోలకొండలో అన్నారు. ఎక్కడ వారు ఉపన్యాసంలో చెప్పినదానికంటె గోలకొండ పత్రికలో వచ్చినరిపోర్టు భిన్నమై తప్పైందో వారు బహిరంగా ఇదేపత్రికలో సమాధానం ఇచ్చి తమ ఆక్షేపణను సమర్థించుకొందురుగాక! అట్లాసరిగా సమర్థించుకోలేక పోయినారా, వీరి ప్రయత్నానికికూడా గోలకొండపత్రికసంగతి తెలేనివారలయొదుట ఆపత్రికపై దురభిప్రాయం కల్పించడం తప్ప మరేప్రయోజనం అనుమానించుటకు సాధ్యంకాదు.

— వెంకట రమణశర్మ

గోలకొండ గ్రంథాలయం

సీతాకల్యాణము

కవి. వి. రామసుబ్బా రాయుడుగారు, బి.ఏ. మరియు వెంకటనారాయణ, గారలు.

పుటలు. ౧౨౩౦

వెల. రూ ౧

దొరకుస్థలము:—ప్రెసిడెంటు శ్రీ హాలతా కవితాసంఘము కొల్లాపురము, మొరవకొండపోస్టు, కర్నూలుజిల్లా.

దీనికి ప్రయాగ వేంకటరామశాస్త్రిగారు చక్కనివి పులపీఠిక వ్రాసియున్నారు. సరిపల్లి విశ్వనాథశాస్త్రి ఎం.ఏ.గారు మంచిప్రశంసావ్యాసమును వ్రాసినారు. కోశి కృష్ణాచార్యులుగారును, చతుర్వేది అమరేశ్వరశాస్త్రిగారున్ను అచ్యుతుని వేంకటాచలపతిగారున్ను, వనం సీతారామశాస్త్రిగారును. శేషాద్రిరమణకవులను. దావురు చిలుకూరు నారాయణరావుగారున్ను, కొడిచర్ల వేంకట జగన్నాథంగారున్ను పండితాభిప్రాయము లిచ్చియున్నారు. శ్రీశ్రీ కుమార రాజాబహద్దరు జటప్రోలు సంస్థానమువారి యొక్కయు సోదరకవులయొక్కయు పటములకన్న ఈప్రబంధము ౩ అధ్యాయములది నిర్వచనము

శ్రీయుత రామసుబ్బరాయనింగారి శైలి ఎల్లప్పటికిని మంచిధారాశుద్ధికలిగి లలితపదభూయిష్ఠమైయుండును ఈకవితలో వారిసోదరుని కవితయుచేరియున్నది అట్లుచేరినను కవితయొక్క సొంపుహెచ్చినదేకాని ఏమియుతీసిపోలేదు ఎత్తుకొనగానే మాతృదేశస్తవము దేశభక్తి నుద్దీపించుపద్యములు గుప్పించియున్నారు

ఈప్రబంధములోనికథ జగద్విఖ్యాతమైన దేవేశకోలదికవులు సీతారాముల దివ్యయశోగానమొనర్చినారు యుగాంతరములనుండి భారతీ [illegible]కథవినుచున్నారు సర్వ దేశభాషలందు [illegible]విధకవితలలో, నాటకములలో, పా[illegible] వచనములలో, వ్రాయబడినది అయి[illegible]ప్పటికిని ఈకథ ప్రతిభారతీయ పురుషునికిని, స్త్రీకిని, బాలునికి, శ్రోత్రతగా ఇంపుగానుండును అందుచే మనకవులను పునరుక్తిదోషములో పడినారని చెప్పుటకు వీలులేదు ఈకావ్యములోని వర్ణనములు ముఖ్యముగా ఆనందింపదగినవి వివిగింపనిదై హృదయంగమముగనున్నవి ముఖ్యముగా అయోధ్యావర్ణనము, యశ్వమేధయజ్ఞము. విశ్వామిత్రదశరథ సంభాషణము ప్రశంసనీయఘట్టములు ఇట్టి గ్రంథమును ప్రోత్సహించి సహాయపడి కృతినాయకులగు శ్రీశ్రీ కుమారరాజా జగన్నాథరావు బహద్దరువారు ప్రశంసనీయులు జటప్రోలు సంస్థానప్రభులు పూర్వమునుండియు రాజకవులకు కవిరాజులకు పుట్టినిల్లు ముమ్మొందుమనయువరాజాగారును రామసుబ్బరాయుడుగారివంటి కవులయాశ్రితము చే అపరభోజవరాయులైన ఆంధ్రలోక మత్యంతముగా అభినందించును:

విచిత్రజగతి

కవి శ్రీగుంటుపల్లి వరసయ్యాపంతులుగారు

పుటలు ౩౦

వెల ౨ అణాలు

దొరకుస్థలము:- గుంటుక వరసయ్యాపంతులుగారు, రంగారిగల్లి

మొ; అహమదునగరం, బొంబాయిరాజధాని:

ఇదో చిన్నవచనవాటిక షోలాపూరులో ఆంధ్రముతక్కువ అందు మహారాష్ట్రమే ప్రధానబాష అట్టిస్థలములో సలక్షణమైన ఆంధ్రభాషలోనిట్టి గ్రంథమువ్రాయుట మెచ్చుకొనదగినది గ్రంథకర్త నేటిసాంఘిక పరిస్థితులను పాశ్చాత్య వ్యామోహముచే జనులు విపరీతభావములకులోనగుటను పాత్రులద్వా వ్యక్తపరిచి మనదేశములోని యౌత్తమత్వమును నిరూపించుచున్నారు:

కిష్కోల్

---

౧. కిష్కోల్—ఉర్దూగ్రంథము. సంగ్రథకులు శ్రీమంతు రాజారాజేశ్వరరావు బహద్దరుగారు దోమకొండ సంస్థానాధీశులు వెల ౨ రూపాయిలు దొరకుస్థలము అబిద్‌రోడ్డుపద్ద బుక్కుడిపోలలో.

పుటలు ౪౧౦ డబల్ క్రౌనుసైజు

ఈ గ్రంథములో ఉర్దూ పార్సీ భాషలలో ఉత్తమ పద్యములు, [మిస్రాలు, బైతులు, రుబాయాత్ మున్నగునవి] అంత్యప్రాసములోనుండు అక్షరముల వర్ణక్రమమును బట్టి ఏర్పరచి ముద్రింపబడినవి. ప్రతి పద్యమువెంబడే కవి పేరుకూడ వ్రాసినారు. ఉర్దూ ఫార్సీ వాఙ్మయములలో నుత్తమమని ప్రసిద్ధిగాంచినవియు, సామెతలుగా ఉదాహరణ యోగ్యములైనవియు కూర్చినారు ఉర్దూ ఫార్సీ వాఙ్మయములలో సంపూర్ణపాండిత్యముగల మనరాజాగారివంటివారే యిట్టి పరిశ్రమకర్హులు. ఈగ్రంథమును కూర్చుటలో ఎట్టిపండితులకైన చాల శ్రమకలుగకమానదు. అయినను నీగొప్ప పనిని చాలప్రశంసనీయముగా శ్రీరాజాగారు నిర్వహించినందులకు ఉర్దూవాఙ్మయ ప్రియులకందరికిని కృతజ్ఞతా పాత్రులైనారు.

నగ్మేఅనాదిల్

౨. నగ్మే అనాదిల్ (ఉర్దూ) సంగ్రథకులు శ్రీమంతు రాజారాజేశ్వరరావు బహద్దరుగారు. దోమకొండసంస్థానము. పుటలు ౫౭౫ వెల ౭ రూపాయిలు దొరకుస్థలము. అబిద్‌రోడ్డుపద్ద బుక్కుడిపోలలో.

ఈగ్రంథముకూడా శ్రీమంతు రాజాగారిచేత సంకలితమైనది. దీనినిగురించి ఉర్దూ వాఙ్మయమున ప్రసిద్ధులైన పండితు లుత్తమాభిప్రాయము నిచ్చియున్నారు. నయునలీ బ్రామీగారు "శ్రీరాజాగారి పూర్వీకులు యుద్ధములందెట్లు జయలక్ష్మిని చేకొనియుండిరో అదేవిధముగా శ్రీరాజాగారుఇప్పుడువాఙ్మయప్రపంచమందు ఉత్తమస్థాన మలంకరించినారు" అని యభిప్రాయమిచ్చినారు. సుప్రసిద్ధాంధ్రకవులైన రాజా మల్లారెడ్డిగారి వంశీయులైన శ్రీరాజాగారు వాఙ్మయప్రియులగుటలోను అందుఅన్నభాషలగు ఉర్దూ ఫార్సీ భాషలలో అత్యధికపాండిత్యము సంపాదించుకొనుటలోను తద్భాషాసేవలు చేయుటలోను మిన్న యనిపించుకొనినారు. ఈగ్రంథములో రెండువేలకు పైగా కవులయుత్తమ కవితలనుండి వేరి విషయ విభజనము చేసి ముద్రించినారు. ప్రతి ఉర్దూప్రియుడును, ప్రతి గ్రంథాలయమువను దీనినితప్పక తెప్పించుకొనదగినది.

సంస్థానములలో వెట్టిచాకిరీ

జాతిసమితియొక్క ఉపసంఘ నివేదిక

జాతిసమితికి వెట్టిపనులసంబంధమైన విచారణలో ప్రవీణులగువారు విచారణచేసి పంపిన నివేదికనుగూర్చి తన అభిప్రాయమును వ్రాయుచు సర్ జాన్ హారిస్‌గారు మనముత్వరలో భారతదేశములో వెట్టినిగూర్చి వినదుమాఅని అడుగుచున్నారు ఎవరుగానిఈజాతిసమితి ఉపసంఘ నివేదికను భారతదేశములోని సంస్థానములనుగురించి ఎట్టిఆందోళనగానిలేకుండ చదువజాలరు-అని వారనుచు, ఇట్లు వ్రాసినారు: "౧౯౩౫లో వెట్టి విచారణోప సంఘమువారు ఇండియాఆఫీసుకు [అనగా మనదేశములో బ్రిటిషువారిపాలనపై సర్వాధికారముగల బ్రిటిషు మంత్రిగారి కార్యాలయము, లండనులోనుండునది] ఒకన్యాయమైన సూచన చేసిరి. సంక్షేపముగా చెప్పినచో ఆసూచన ఏమనగా, "బ్రిటిషు ప్రభుత్వమువారు ఇప్పటికిని వెట్టిపనులు జరుగుచుండు సంస్థానములనుండి అట్టివెట్టిని అంతమొందించుటకు తగినచర్య, గైకొనుటకే మాట అడుగవలెను. ఇదిచాలన్యాయమైన, గౌరవమైన కోరిక. కానిఫలితమేమి? ఇండియాఆఫీసువారు అందుకు ఒప్పుకొనలేదని జాతిసమితిఉపసంఘమువారు ఇప్పుడు తెల్పుచున్నారు. అవును, వారెందుకుఒప్పుకొందురు, కాని ఇట్లునిరాకరించుటడినదిగనుక, చూచుటకేదో సామాన్యమైనదిగ కనపడుచున్న ఆకోరికలో రహస్యమేమో తెలిసినవారలు ఇపుడు బైట పెట్టవలసియున్నది."

దిక్కులేని హిందూశవము

హైదరాబాదు ౧౯ మెహరు

అక్బరుజా (హైదరాబాదు)వీధిలో ఒకదుకాణము అరుగుపై శవముదొరికినది. పోలీసువారుశవమునుపరీక్ష చేసినారు. హిందూశవమని తెలియుచున్నది. అతడెవరో యింకా తెలియుటలేదు.

సత్యయుగము రాబోవుచున్నది

అశ్వత్థామ పాదము కనిపించినదట!

బెంగాలురాష్ట్రములో సిలిగూరిలో ౧౫ అంగుళముల పొడవుగల ఒక బ్రహ్మాండమైన విగ్రహముయొక్క అడుగులముద్రలు నేలపై కనిపించుటచే అనేకములైన తెలివిపోనిపుకారులు అక్కడి జనులను కలవరపెట్టుచున్నట్లు "పత్రిక" లలో వార్తలువచ్చినవి. అడుగుజాడలు యమునవని అక్కడి జనులు అనుమానపడు చున్నారు. కనపడినవెంటనే ఒకముసలిస్త్రీ మరణముకూడ సంభవించుటచే ఈ అభిప్రాయము బలపడినది.

ఉత్తర బెంగాల్ రైల్వేవారి డార్జిలింగు మెయిలు దేవరు, ౧౯ జూను నాడు బండికిమహా వేగముతో వచ్చుచుండగా, అతనికి దోవ్దమ అంతకంతకు సమీపించుచున్నట్లు కనబడెనట. ఇంతలో ఒకబ్రహ్మాండమైన ఆకారము రైలుకాటలో నిలుచున్నట్లు కనిపించెను. డ్రైవరు బండి వేగమునుతగ్గించక పోనిచ్చెను. కాని వెంటనే ఆఆకారము బండిక్రిందపడక, క్షణకాలములో మాయమయ్యెనట. ఈసమాచారము ౧౧ గంటలవేళ ఘరద్వారుకు మాచారము జరిగినవాటిరాత్రియే ౧౦ గంటలవేళ జరిగెను.

ఒక బెంగాలుపెద్దమనుష్యుడు ఆబ్రహ్మాండ విగ్రహము ఒకనాటిరాత్రి తనయింటికప్పును దాటుచుండగా చూచినట్లును, అందుపైతాను భయపడి సహాయమునకై అరువగా ఆవిగ్రహము మాయమైనట్లును చెప్పుచున్నాడు.

ఆవిగ్రహము సిలిగూరిలో మహానందానది దగ్గరకనపడినట్లు వేరొకరు చెప్పుచున్నారు. తర్వాత ప్రాత సిలిగూరివద్ద ఆవిగ్రహము కనబడినవెంటనే ఆప్రాంతములో ఒకరు మరణించిరి.

ఇండియా ప్రభుత్వమువారి భూగర్భపరిశోధనశాఖవారు అవిచిత్రమైన కాలిజాడలఫోటోలు తీసికొని, పరీక్షించి అవి (జాడలు) మృగములవి కావనియు, మానవునివి కావనియు ప్రకటించినారు. ప్రభుత్వాధికారులు కూడ ఈవిషయమును శ్రద్ధతో ఆలోచించుచున్నారు.

మజఫర్పూరులో నొక జ్యోతిష్యుడైన కంప్రకాశఠాకూరును పక్షిదర్శనపరీక్షచే (అనగా ఒకబాలుని కేలివేలిగోటికి అంజనము పూసి, ఆఅంజనములో చూడనిర్ణయించుటచేసి) ఆజాడలు అశ్వత్థామవని చెప్పుచున్నారు. ఆబాలుని కిమేడట దివ్యజ్యోతులవలె రెండుకండ్లు కనిపించెనట. ఆ వ్యక్తికిద "అమరజీవిని" అని వ్రాయబడియుండెనట. అటుతట ఒకఅసాధారణమైన పరిమాణముగల ఒకఅడుగుజాడ కనపడెనట. దానిలోకప్రక్కన "అశ్వత్థామ" అనియు, ఇంకొకప్రక్కన "సత్యయుగ" అనియు వ్రాయబడి యుండెనట్లు ఆబాలునికి కనపడెనట. సత్యయుగము ౭ ఏండ్లతర్వాత వచ్చునని ఆబాలుడుచదివెను.

సంస్థానమంత్రుల సమావేశము వాయిదా

క్రొత్తఢిల్లీ: ఆగస్టు ౨౯:—

ఈఆగస్టు ౨౯ మరియు ౩౦వ తేదులలో జరుపదలచిన సంస్థానమంత్రుల సభ వేరొక తేది నిర్ణయము చేయకుండా వాయిదావేసినది. నరేంద్రమండలి అధ్యక్షుని (బికానీరు మహారాజుగారి) అంతరంగికకార్యదర్శి ఎం. సి. శర్మగారు బొంబాయినుండి ఢిల్లీకిలింగవచ్చిరి. వీరు బొంబాయిలో కమిటీవారు ప్రశ్నాలి సంపద్ఘములనుచేయ సంకల్పించినపని పూర్తిచేయుటకై పీఠాకి పోవుచున్నారు. వివిధసంస్థానములకుచెందిన హైద్రాబాదుగారు ప్రత్యేకసంపద్ఘములకిలిసికొనవలెనని హైదరాబాదువచ్చి వుండెదరు.

విచిత్రమైన మూద

బెంగాలురాష్ట్రములో హైలాకండీలో రా శ్రీ, సింగముఖములుగల ఒకవిచిత్రమైన ఆవు పుట్టినది.

ఇండియా 'టీ' చే దాహశాంతిబొంది మహావీరుడౌనట్లు